ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:
9440897445, 8074636674

బుధవారం 29 ఏప్రిల్ 2026 | Wednesday 29 April 2026 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 34 | Vol.No 28 Issue No .34 | www.visionandhra.in

# సిక్కిం ఆవిర్భావ దినోత్సవం

- పిల్లలతో కలసి ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని

న్యూఢిల్లీ,ఏప్రిల్28 : నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం మిగతా2లో..



## శ్రీవారిని దర్శించుకున్న ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్

- దర్శనాంతరం పండితుల వేదాశీర్వచనం



తిరుమల,ఏప్రిల్28 : భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పాటు తితిదే మిగతా2లో..

## శబరిమలలో మహిళల ప్రవేశంపై విచారణ

- రాజ్యాంగపరమైన ప్రశ్నలపైనే మాదృష్టి
- ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదు
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఏప్రిల్28 : శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళల ప్రవేశం, ఇతర మతపరమైన ఆచారాలపై దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీంకోర్టులో వాదనలు అత్యంత ఆసక్తికరంగా సాగుతున్నాయి. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మిగతా2లో..

## తెలంగాణ డిజిపిగా సివి ఆనంద్

- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం



హైదరాబాద్,ఏప్రిల్28 : తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూపీఎస్సీ ఎంపానెల్ సిఫార్సుల మేరకు ఈ మిగతా2లో..

# ఫ్యూచర్ కోసమే... సిటీ నిర్మాణం

- ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక
- 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి
- ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషి చేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సిఎం రేవంత్ శంకుస్థాపన



హైదరాబాద్,ఏప్రిల్28 : ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్





చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మిగతా2లో..

## చర్లపల్లి స్టేషన్ వద్ద భూమి కేటాయించండి

- సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్,ఏప్రిల్28 : ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద సౌకర్యాల కోసం అవసరమైన భూ కేటాయింపులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ దగ్గర రోడ్లు, పార్కింగ్ కోసం భూమి, సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డు మిగతా2లో..



## సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

- అలాంటి పోలీస్ అధికారులను వదలం
- మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక



సంగారెడ్డి,ఏప్రిల్ 28 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే మిగతా2లో..

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్ 28 : తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేయనున్నట్లు సమాచారం. మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు ఈ నెల 13న పూర్తయ్యాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తయింది. మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని ముందు నుంచి చెబుతున్నా... తాజాగా ఈనెల 29న విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో పరీక్షల విభాగం అన్ని ఏర్పాట్లు చేసింది.

## ప్రపంచానికి సవాల్‌గా మారిన ఉగ్రవాదం

- ఉగ్రవాదానికి ఊతమిచ్చే దేశాలను తిప్పికొట్టాలి
- షాంఘై సహకార రక్షణ మంత్రుల సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,ఏప్రిల్28 : ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం పై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్ లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి గురించి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. పవాల్గామ్ ఉగ్రదాడి ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందని రాజ్‌నాథ్ మిగతా2లో..

## సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డిఆర్ యుసిసి మెంబర్స్ సమావేశం లో రైల్వే సమస్యలపై వాడి వేడి చర్చ



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ( విజన్ ఆంధ్ర ) : సికింద్రాబాద్ రైల్వే సంచలన్ భవన్ లో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి ఆర్ యు సి సి మెంబర్స్ సమావేశం చాలా వాడీ వేడిగా నడిచింది. ఈ క్రింది అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి ఆర్ యు సి సి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో లేవనెత్తారు. ప్రధానంగా ఈ క్రింది అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నిర్మాణ పనులను తక్షణమే పూర్తి



చేయాలని , మణుగూరు టు తిరుపతికి షిరిడీకి ప్రత్యేక రైలు నడపాలని , మణుగూరు టు డోర్నకల్ కాజీపేట ప్యాసింజర్ రైలును తిరిగి నడపాలని, కొల్హాపూర్ బెల్గావి ఎక్స్ప్రెస్ ట్రైన్ ను కొనసాగించాలి మిగతా2లో..

## 42శాతంతో జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలు

- రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్



హైదరాబాద్,ఏప్రిల్ 28 : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే జడ్పీటీసీ, మిగతా2లో..

## ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీ

- 14 మంది మహిళలు దుర్మరణం



జకార్తాన్యూఢిల్లీ,ఏప్రిల్28 : ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 14 మంది మృతిచెందగా, 84 మంది గాయపడ్డారు. దేశ రాజధాని జకార్తా శివారులో ఉన్న బెకాసి వద్ద ఈ ప్రమాదం జరిగింది. శిథిలాల కింద మిగతా2లో..




# గూగుల్.. ఎపికి గేమ్ ఛేంజర్

- దేశానికి ఎపి డేటా గేట్‌వేగా నిలుస్తుంది
- గ్రోత్ ఇంజిన్‌గా మారనున్న గూగుల్
- 2028 నాటికి గూగుల్ సెంటర్ పూర్తి
- ఎంఓయూలతోనే కాదు..వాటిని ముందుకు తీసుకెళ్తున్నాం
- గూగుల్ సెంటర్‌కు శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు



విశాఖపట్నం,ఏప్రిల్ 28 : గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. భారతదేశానికి ఏపీ..అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుంది. విశాఖలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, గూగుల్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్‌లో తర్లవాడ పేరు మార్మోగుతుందన్నారు. టెక్నాలజీలో ఏపీ సగర్వంగా తలెత్తుకొని నిలబడుతుంది. కొత్త మిగతా2లో..

## అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్

- 70 నిముషాల్లోనే ప్రయాణం, • చంద్రబాబు విజినరీ లీడర్ , • కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



విశాఖపట్నం,ఏప్రిల్ 28 : చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 నిమిషాల్లో, చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో మిగతా2లో..

## ఎఐ యుగంలో గూగుల్ డేటా సెంటర్ కీలకం

- గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు
- గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే



విశాఖపట్నం,ఏప్రిల్ 28 : ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరిగింది. మంగళవారం ఉదయం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూమి పూజ చేశారు. వన్ గిగా వాట్ సామర్థ్యంతో రూ. 1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో మెగా డేటా సెంటర్‌ను గూగుల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. డేటా సెంటర్‌కు తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలో మొత్తం 600 ఎకరాలను రాష్ట్ర మిగతా2లో..

## 42శాతంతో జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలు

ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సోమవారం లేఖ రాశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం ప్రకారం 42శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం బీసీలను అణచివేసేందుకు ప్రయత్నించినప్పటికీ పంచాయతీ ఎన్నికలలో 53శాతం, మున్సిపల్‌లో 68 శాతం బీసీలు గెలిచి సత్తా చాటారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై కోర్టులో ఉన్న స్టేను ఎత్తివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను ఆయన కోరారు

## సిక్కిం ఆవిర్భావ దినోత్సవం

50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరై.. రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఆ రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు. అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ ఇచ్చిందని మోదీ పేర్కొన్నారు. కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు. సిక్కింలో రహదారుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్

ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్‌ఓ మురళీకృష్ణ, టిటిడి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి, అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఉపరాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగా నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో భారత ఉపరాష్ట్రపతికి పండితులు వేదాశీర్వచనం చేయగా.. తితిదే ఛైర్మన్, ఈవో స్వామి వారి చిత్ర పటాన్ని, తీర్థప్రసాదాలను అందించారు. సోమవారం విశాఖ ఆంధ్రావర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా ఇక్కడికి చేరుకున్నారు. ఆయనకు స్థానిక నేతలు, అధికారులు స్వాగతం పలికారు.

## శబరిమలలో మహిళల ప్రవేశంపై విచారణ

మంది సభ్యుల భారీ రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నైతికత, మతపరమైన విశ్వాసాల మధ్య జరుగుతున్న చర్చ దేశవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఒక కీలకమైన అంశాన్ని స్పష్టం చేసింది. తాము కేవలం రాజ్యాంగపరమైన ప్రశ్నలపై మాత్రమే దృష్టి పెడుతున్నామని, వ్యక్తిగత ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదని కోర్టు తెలిపింది. నిర్దిష్టమైన ఆలయ సంప్రదాయాల కంటే, మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిధినే తాము సమీక్షిస్తున్నట్లు వెల్లడించింది. వాదనల సమయంలో ఒక మహిళా న్యాయవాది అస్సాంలోని కామాఖ్య ఆలయ ఉదాహరణను కోర్టు ముందు ఉంచారు. అక్కడ మహిళల రుతుస్రావాన్ని ఒక వేడుకగా జరుపుకొంటారని ఆమె వివరించారు. అదే సమయంలో, అక్కడ జరిగే జంతు బలులను ఆపాలని ఒక పిటిషనర్ కోరగా.. ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆ ప్రస్తావనను తోసిపుచ్చింది. సీనియర్ అడ్వకేట్ శ్రీధర్ పోతరాజు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'మతపరమైన విశ్వాసాలను పరీక్షించేటప్పుడు నాస్తికుల అభిప్రాయాలను కోర్టు పరిగణనలోకి తీసుకోకూడదు' అని ఆయన వాదించారు. మతపరమైన హక్కులు కేవలం భక్తుల కోణం నుంచే చూడాలని, ఆచారాల పట్ల నమ్మకం లేని వారి వాదనలకు ఇక్కడ తావు లేదని ఆయన కోర్టుకు విన్నవించారు. ఆధ్యాత్మిక స్వేచ్ఛ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్-21 (జీవించే హక్కు)లో అంతర్భాగమని శ్రీధర్ పోతరాజు వాదించారు. మతపరమైన ఆచారాల్లో న్యాయస్థానాల జోక్యానికి ఖచ్చితమైన పరిమితులు ఉండాలని న్యాయవాదులు కోరారు. వ్యక్తిగత విశ్వాసాలకు, రాజ్యాంగ నైతికతకు మధ్య ఉన్న సమతుల్యతపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.

## తెలంగాణ డిజిపిగా సివి ఆనంద్

నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రస్తుతం సీవీ ఆనంద్ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన డీజీపీగా ప్రమోషన్ పొందనున్నారు. ఈ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ నియామకం అమల్లోకి వస్తుంది. తెలంగాణ ప్రస్తుత డీజీపీ కె. శివధర్ రెడ్డి ఈనెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీస్ బాస్‌గా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఏప్రిల్ నెలాఖరులో ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవి విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కొత్త డీజీపీ ఎంపిక అనివార్యమైంది. అందుకు రాష్ట్రంలోని సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్ల జాబితాను ఇటీవల యూపీఎస్సీ.. రాష్ట్ర ప్రభుత్వం పంపింది. ఆ జాబితాలో 1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యా మిశ్రా ఉన్నారు. వారిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా ఎంపిక చేసింది.

## ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీ

చిక్కుకున్న వారిని తొలగించే ప్రయత్నం జరుగుతుందని రైల్వే అధికారులు చెప్పారు. ఓ కమ్యూటర్ ట్రైన్‌తో పాటు లాంగ్ డిస్టాన్స్ రైలు సోమవారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 14కు చేరుకున్నట్లు ఇండోనేషియా రైల్వే శాఖ అధికారులు తెలిపారు. గాలింపు ప్రక్రియ ముగిసినట్లు రెస్క్యూ ఏజెన్సీ అధికారులు తెలిపారు. రైల్వే బోగీలు నుజ్జు నుజ్జు అయ్యాయని, వాటిల్లో చిక్కుకున్న వారిని తొలగించడం పెద్ద సమస్యగా మారిందన్నారు. రైలుకు చెందిన మహిళా బోగీ దెబ్బతిన్నదని, బాధితుల్లో అందరూ మహిళలే ఉన్నట్లు అధికారులు తెలిపారు. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు ఇనుపకడ్డీలను గ్రైండర్లతో కట్ చేశారు. స్థానికంగా తిరిగే లోకల్ కమ్యూటర్ రైలు తొలుత ఓ ట్యాక్సీ ఢీకొన్నదని, ఆ తర్వాత అది మళ్లీ దూరం వెళ్లే మరో రైలును ఢీకొన్నట్లు బాబీ తెలిపారు.

## అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్

ప్రయాణం సాధ్యమవుతుందని వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల 08 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. చెన్నై నుంచి కోల్‌కతా మధ్య రైల్వే లైన్లను 4 లేన్లుగా విస్తరించే పనులు చేపడతామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు సైబరాబాద్ నిర్మించారని.. ఐటీ అభివృద్ధిలో సైబర్ టవర్‌ది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. ఆయనను దేశం గర్వించే విజనరీ లీడర్‌గా కేంద్రమంత్రి అభివర్ణించారు. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో యువనేతలకు లోకేశ్ ఆదర్శమని పేర్కొన్నారు. తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. 2024 నుంచి సెమీకండక్టర్ల తయారీపై కేంద్రం దృష్టి సారించిందని తెలిపారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖపట్నానికి రావడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 1 నుంచి విశాఖపట్నం రైల్వే జోన్‌ను నోటిఫై చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

## సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు. రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై అక్రమ పోస్టులు పెడుతున్నారని పోలీసులకు క్రిశాంక్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లపై కేసులు పెట్టాల్సింది పోయి ఫిర్యాదు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు పెట్టారని మండిపడ్డారు. నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. బెయిల్ ఇవ్వాల్సిన కేసును పాత కేసులు చూపెట్టి జైల్లో వేశారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే కేసు పెడతారా అని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు.

# ఫ్యూచర్ కోసమే... సిటీ నిర్మాణం

మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో, భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్ఆర్ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేటా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది.

ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు. ఇకపోతే కేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్ట్రానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు. మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్.. ఎపికి గేమ్ ఛేంజర్

ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది. ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పని చేస్తుంది. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది. ప్రముఖ సంస్థలు విశాఖలో పెట్టుబడులకు రావడం శుభపరిణామం. గూగుల్ ఆవిష్కరణలు.. ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండూ కలుస్తున్నాయి. ఓడరేవుల వంటి రంగాల్లో పని చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ.. ప్రజలకు కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్‌టెల్.. ఈ మూడు సంస్థలు ఎప్పుడూ నూతన ఆలోచనలు చేస్తుంటాయన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలి. రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు సహకరిస్తాం. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తాం. భవిష్యత్‌లో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుంది. వ్యాపార నిర్వహణ ఖర్చు.. మిగిలిన నగరాలకంటే చాలా తక్కువగా ఉంటుంది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఎంవోయూలకే పరిమితం కాదు.. ముందుకు ఎలా తీసుకెళ్లాలో చూపిస్తున్నాం. పెట్టుబడులు, ఒప్పందాలే కాదు.. ప్రారంభంలోనూ ముందున్నాం అని చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖకు గూగుల్ రాక ఉత్తరాంధ్రకే గర్వకారణమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటవుతోందని తెలిపారు. విశాఖను గూగుల్ ఎంపిక చేసుకోవడం ఏపీకి గర్వకారణమని వ్యాఖ్యానించారు. గూగుల్, ఎయిర్‌టెల్ రెండూ కీలక సంస్థలని వెల్లడించారు. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అతి త్వరలో అన్నిరంగాల్లో ఏఐ సేవలు వస్తాయని వివరించారు. 60 రోజుల్లో అనకాపల్లి, విశాఖపట్నానికి గోదావరి నీళ్లు వస్తాయని చెప్పుకొచ్చారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని తెలిపారు. 2028 చివరినాటికి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ తొలిదశ పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏఐ సిటీగా విశాఖ ఉంటుందని.. తెలిపారు. టెక్నాలజీలో దేశానికే గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ ఉందని వెల్లడించారు. పెట్టుబడిదారులే ఏపీకి భాగస్వాములని చెప్పారు. ఒప్పందాలే కాదని.. గ్రౌండింగ్ కూడా తమదే బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎఐ యుగంలో గూగుల్ డేటా సెంటర్ కీలకం

ప్రభుత్వం కేటాయించింది. అన్ని రకాల అనుమతులను సర్కార్ క్లియర్ చేసింది. ఈ సందర్భంగా గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే మాట్లాడుతూ... గూగుల్ ఇండియా ఏఐ హబ్‌కు ఇవాళ చేసిన శంకుస్థాపన 2047 వికసిత్ భారత్‌కు ఓ పునాదిరాయి లాంటిదన్నారు. ఏఐ యుగంలో విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఈ డేటా సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భారత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లోనూ ఈ డేటా సెంటర్ అత్యంత ముఖ్యమైనదని చెప్పుకొచ్చారు.

గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఇప్పుడు విశాఖ, ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోందని అన్నారు. ఇంటర్నేషనల్ సబ్ సీ గేట్ వేగా ఉన్న ముంబై, చెన్నైలతో పాటు విశాఖ కూడా కీలకంగా మారిందని వెల్లడించారు. కొత్త ఫైబర్ ఆప్టిక్ లైన్లు ఇతర ప్రాంతాలతో విశాఖను అనుసంధానం చేస్తాయని బికాస్ కోలే తెలిపారు. సముద్ర గర్భ లైన్లతో సంప్రదాయ నౌకాయాన మార్గాలు ఇక డిజిటల్ ట్రేడ్ రూట్లుగా మారతాయన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్ ట్రాలు ఈ డేటా సెంటర్ ఏర్పాటులో భాగస్వామ్యం వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇండస్ట్రియల్ కారిడార్‌గా ఎదుగుతున్న ఈ ప్రాంతానికి టెక్ ఫ్యూచర్‌ను అందించేలా ఈ డేటా సెంటర్ ఉంటుందని చెప్పారు. స్థానిక యువతకు ఉద్యోగ భద్రత, ఇంధన భద్రత, నీటి వినియోగం లాంటి అంశాలతో స్థానిక భాగస్వామ్యంతో ముందుకు అడుగులు వేస్తామన్నారు. యువతకు భవితను అందించేలా వారికి అడ్వాన్స్‌డ్ క్లౌడ్, ఏఐలో శిక్షణ కార్యక్రమాలను గూగుల్ నిర్వహిస్తుందని తెలిపారు. 10 వేల మందికిపైగా మహిళలకు మైక్రో ఎంటప్రైజ్‌గా మారేందుకు సహకారం అందిస్తుందని అన్నారు. న్యూ ట్రాన్స్ మిషన్ లైన్లు, ఎనర్జీ స్టోరేజి సిస్టమ్స్ లాంటివి ఈ ప్రాంతానికి ఇంధన భద్రతను కల్పిస్తాయన్నారు. విశాఖలోని వివిధ నివాస ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణతో పాటు ఈ ప్రాంతానికి ఆర్థిక స్థిరత్వం కల్పించేలా ఈ డేటా సెంటర్ నిర్మితం అవుతుందని బికాస్ కోలే వెల్లడించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్ వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత, బాల వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డిఆర్ యుసిసి మెంబర్స్ సమావేశం లో రైల్వే సమస్యలపై వాడి వేడి చర్చ

కోరారు. ఈ సమావేశానికి హాజరైన డిఆర్ యు సి సి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి చర్చల్లో పాల్గొని మాట్లాడుతూ. కొత్తగూడెం నుండి తిరుపతికి ప్రత్యేక రైలు నడుపుతామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. కాజీపేట డోర్నకల్ టు మణుగూరు వరకు గతంలో నడిపిన ప్యాసింజర్ రైలును, కొలహాపూర్ బెల్గావి ఎక్స్ప్రెస్ ను ఎందుకు ఆపారని ఈ ట్రైన్స్ ను తక్షణమే నడపాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ పనులు గత నాలుగు సంవత్సరాలుగా నత్త నడక నడుస్తున్నాయని ప్రజలు ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పూర్తి చేసి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు . కొత్తగూడెం నడిబొడ్డున రాజీవ్ పార్కు ప్రగతి మైదానం ఎన్జీవోస్ కాలనీ మధ్యలో గత అనేక సంవత్సరాలుగా ఉన్న రైల్వే ట్రాక్ దారిని మూసివేసారని దీనివలన ప్రజలు,వాకర్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఈ దారిని తిరిగి ఓపెన్ చేయాలని అధికారులకు విన్నవించారు. కొత్తగూడెం రైల్వేస్టేషన్లో సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ ప్లాట్ ఫామ్ వన్ కు రాకుండా రెండవ ప్లాట్ ఫామ్ మీద ఆపుతున్నారని దీనివలన ప్రయాణికులు వృద్ధులు మహిళలు దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని



తిరిగిసూపర్ ఫాస్ట్ ట్రైన్ నెంబర్ వన్ ప్లాట్ ఫామ్ మీదకు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ నుండి త్రీ టౌన్ గొల్లగూడెం సెంటర్ వరకు రహదారి వెడల్పుకు పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘురాం రెడ్డి అభ్యర్థన మేరకు స్థలం తక్షణం ఏర్పాటు చేసి రహదారి వెడల్పుకు క్లియరెన్స్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రైల్వే సమస్యలపై వినతి పత్రాన్ని సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాల కృష్ణన్ గారికి అందించారు . సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారులు డి ఆర్ యు సి సి మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి సవాల్‌గా మారిన ఉగ్రవాదం

సింగ్ అన్నారు. ఆ దాడి అనంతరం 'ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని భారత్ నిరూపించిందని తెలిపారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్రదాడులను అస్సలు విస్మరించకూడదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని అన్నారు. ఉగ్రవాదులకు సాయపడుతూ ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్‌సీవో వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షోభం గురించి కూడా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందని చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ క్రమంలో ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలను అనుసరించాలన్నారు.

## చర్లపల్లి స్టేషన్ వద్ద భూమి కేటాయించండి

విస్తరణ గురించి లేఖలో ప్రస్తావించారు. చర్లపల్లి స్టేషన్ దగ్గర రోడ్లు ఇరుకుగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. వాటిని విస్తరించాలని కోరారు. పార్కింగ్ కోసం స్టేషన్ దగ్గర అదనంగా 5 ఎకరాల భూమి కావాలన్నారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కూడా రోడ్లు ఇరుకుగా ఉన్నాయని.. విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం స్వయంగా వీటిపై దృష్టి సారించాలని కోరారు.

## లొంగిపోయిన మావోలకు పునరావాసం


**- పర్యాటక శాఖలో గిరిదర్శక్ గైడ్లుగా శిక్షణ**



హైదరాబాద్,ఏప్రిల్28 : రాష్ట్రంలో లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో పునరావాసం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ముగింపు దశకు చేరుకున్నాయి. పర్యాటక శాఖలో గిరి దర్శక్ గైడ్ల పేరుతో వారికి ఉద్యోగాలు కల్పించింది. వారంతా కర్రెగుట్టలు, భద్రాచలం, ములుగు జిల్లాల్లో విధులు నిర్వహించనున్నారు. అందుకోసం వారికి.. నెల రోజులపాటు తెలంగాణ స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో(ఎస్ఐబీ), పర్యాటక శాఖ సంయుక్తంగా శిక్షణ అందించాయి. ఈ శిక్షణ పూర్తి కావడంతో.. వారిని పర్యాటక శాఖలో కొలువుల్లోకి తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. అందుకోసం'ఆపరేషన్ కగార్'ను తెరపైకి తీసుకు వచ్చింది. లొంగిపోయిన మావోయిస్టులకు నగదుతోపాటు పునరావాసం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రకటించాయి. దీంతో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాల ఎదుట భారీగా మావోయిస్టులు లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం.. వారిని గిరి దర్శక్ గైడ్లుగా పర్యాటక శాఖలో ఉద్యోగాలు కల్పించింది.

## వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం భేటీ

**- కొత్త వరివంగడాలను విడుదల చేసిన అధికారులు**



ఆదిలాబాద్,ఏప్రిల్28:కొత్త వరి, సోయా వంగడాలను అధికారులు విడుదల చేశారు. ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం సమావేశం మంగళవారం ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా హాజరయ్యారు. గతేడాది చేపట్టిన విస్తరణ, 2026-2027 సంవత్సరానికి గాను వానాకాలం, యాసంగిలో చేపట్టనున్న కార్యక్రమాలను గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఆయా జిల్లాల వ్యవసాయాధికారులు మాట్లాడుతూ జిల్లాల్లోని వాతావరణ పరిస్థితులు, సాగవుతున్న పంటలు, శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. గతేడాది నిర్వహించిన సమావేశం సిఫారసులపై కార్యాచరణ నివేదికను కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. బి.రాంప్రసాద్, ఉత్తర తెలంగాణ మండలాల్లో గతేడాది చేపట్టిన వివిధ విస్తరణ కార్యక్రమాల గురించి ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా. ఎన్. రాంగోపాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డా. ఎం, బాల్ రాజ్, విస్తరణ సంచాలకులు డా. యాకాద్రి, వ్యవసాయ మిషనరేట్ ప్రతినిధి అనిత, ఉత్తర వ్యవసాయ విస్తరణ సలహా మండలి సభ్యుడు కె. నరసింహ నాయుడు, తెలంగాణ జిల్లాల వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## భూసేకరణలతో రైతుల గుండెల్లో రైళ్లు !

రాజధాని అమరావతికి ఇప్పటికే 32వేల ఎకరాలు సేకరించారు. మరో దశలో భూసేకరణకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు సరైన పరిహారం దక్కలేదు. ప్లాట్లు కూడా దక్కలేదు. కౌలు కూడా అరకొరగా అందచేస్తున్నారు. అయినా రైతులు రాజధాని కోసం సర్వస్వం త్యాగం చేశారు. మరిన్ని భూములు సేకరించే ప్రయత్నంలో కొంత వ్యతిరేకత తప్పడం లేదు. మూడు పంటలు పండే, కృష్ణా పరివాహక భూములు ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. రైతులకు మంచి ధరలు ఇచ్చి కొనడంలో కూడా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. గతంలో ఇచ్చిన భూముల రైతులకు పెద్దగా దక్కింది కూడా లేదు. ఇప్పుడది చాలదన్నట్టు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు ఒఆర్ఆర్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్‌టిఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకూ కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పారు. దీంతో ఇప్పటికే మూడుసార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలిపారు. మరోమారు భూసేకరణ పిడుగు పడడంతో వారు ఆందోళనలో ఉన్నారు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరికాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఎఐ) డిపిఆర్ కూడా సిద్ధం చేసి, ముందుకు పోతుండడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమే. వారికి భూమికి భూమి ఇచ్చివుంటే సమస్యలు వచ్చి ఉండేవి కావు. రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడం సరైన పద్ధతికాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూ యజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులిలా వుండగానే ఏలినవారు రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు అదురుతున్నాయి. అదేపనిగా వేల ఎకరాలు సేకరించడం వెనక రియల్ మోసం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తొలుత రాజధాని కోసం ప్రతిపాదించిన భూమితో సరిపెట్టుకోకుండా మరోమారు భూసేకరణకు దిగారు. ఇప్పుడు ఒఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన ప్రక్రియ అమరావతి ఔటర్‌రింగు రోడ్డు ప్రతిపాదిత గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజస మైనది. నయాయబద్ధమైనది కూడా. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించలేదు. ఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యా యని, నీటి ఒత్తిడి కూడా ఎన్‌టిఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్అండ్‌బి, జలవనరులు, ఎన్‌హెచ్ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది. భూమి కోల్పోయే రైతులను, నష్టపోయే ప్రజలను భాగస్వాములను చేసి వారి ఆమోదంతోనే ముందుకు వెళ్లడం అన్ని విధాలా మంచిది. అలాగే భూములు కావాల్సి వచ్చినప్పుడు బహిరంగ మార్కెట్ ధరలు చెల్లించి సేకరించడం అవసరం.

# పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు నిరాశ చెందకూడదు

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్రా);ఇంటర్మీడియట్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ చెందకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం సోఫీనగర్ కేజీబీవీలో ఇంటర్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన, పరీక్షల్లో ఫెయిల్ కావడం జీవితంలో అంతిమం కాదని, భయాన్ని విడనాడి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులంతా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. పలు సబ్జెక్టులకు సంబంధించిన మెలుకువలను విద్యార్థులకు వివరించిన కలెక్టర్, ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఆచరణాత్మక బోధన అందిస్తే విద్యార్థుల్లో విషయ అవగాహన మరింత పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, మండల విద్యాధికారి సిద్ది పద్మ, కేజీబివి ప్రత్యేక అధికారి సుజాత, ఉపాధ్యాయులు, సిబ్బందిపాల్గొన్నారు.

# వ్యవస్థ నిర్లక్ష్యం అజ్ఞానపు నిస్సహాయత

## బ్యాంకు గడప తొక్కిన శవం



చర్ల,/ ఒడిశా, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): ఎచట్టం తన పని తాను చేసుకుపోతుంది అంటారు ,కానీ ఆ చట్టం పేదవాడికి, అమాయక గిరిజనుడికి అర్థం కానప్పుడు అది ఒక శాపంగా మారుతుంది, ఒడిశాలోని కియోంజర్ జిల్లాలో జరిగిన ఒక ఘటన, నేటి డిజిటల్ యుగంలో కూడా వ్యవస్థల తీరు ఎంత దారుణంగా ఉందో కళ్ళకు కడుతోందికియోంజర్ జిల్లా డియానాలీ గ్రామానికి చెందిన జితు ముండా (50) అనే గిరిజన వ్యక్తి సోదరి కల్రా ముండా గత జనవరిలో అనారోగ్యంతో కన్నుమూసింది, ఆమె పేరు మీద ఒడిశా గ్రామీణ బ్యాంక్ ఖాతాలో దాదాపు రూ/-20,000 నగదు ఉంది, ఆ డబ్బులు తన సోదరి అంతిమ సంస్కారాలకు లేదా తన అవసరాలకు పనికొస్తాయని జితు ముండా ఆశపడ్డాడు,ఎనిబంధనల ఉచ్చు - అధికారుల మొండితనంతన సోదరి సొమ్ము కోసం జితు ముండా బ్యాంకు చుట్టూ తిరిగాడు. అయితే, బ్యాంకు నిబంధనల ప్రకారం వారసత్వ ధ్రువీకరణ పత్రాలు లేకుండా డబ్బు ఇవ్వడం కుదరదని అధికారులు తేల్చి చెప్పారు.ఎ"ఆమె చనిపోయిందని చెప్పడానికి ఆధారాలు తీసుకురా అప్పుడే నీకు డబ్బులు వస్తాయి" అని అధికారులు పదే పదే అతన్ని తిప్పి పంపారు, ఎమరణ ధ్రువీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్ ) అంటే ఏమిటో, వారసత్వ ధ్రువీకరణ పత్రం (లీగల్ హెయిర్ సర్టిఫికెట్) ఎలా పొందాలో తెలియని ఆ అమాయక గిరిజనుడికి బ్యాంకు మాటలు మరోలా వినిపించాయి, చనిపోయినట్టు ఆధారమంటే శవాన్ని చూపించడమే అని అతను భావించాడు,ఎఏకంగా శవంతో బ్యాంకులో దర్శనం సోమవారం నాడు జితు ముండా ఒక సంచలన నిర్ణయం తీసుకున్నాడు, తన సోదరిని పాతిపెట్టిన సమాధి వద్దకు వెళ్లి, గడ్డపారతో తవ్వి, కుళ్లిపోయిన స్థితిలో ఉన్న ఆమె శవాన్ని బయటకు తీశాడు, ఆ శవాన్ని భుజాన వేసుకుని నేరుగా బ్యాంకు వద్దకు తీసుకెళ్లాడు,ఎచూడండి నా సోదరి చనిపోయింది, ఇదే ఆధారం, నా డబ్బులు నాకు ఇవ్వండి అంటూ అతను వేడుకుంటుంటే చూసేవారందరూ నిర్ఘాంతపోయారు,రహదారి వెంట కొందరు వీడియోలు తీసి నెట్లో విడుదల చేశారు దీంతోఎఈ వీడియో వైరల్ వీడియో గా మరి ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించింది,ఎఈ హృదయ విదారక దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వం మరియు బ్యాంకు అధికారుల తీరుపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. నియమాల పేరుతో సామాన్యులను ఎంతలా వేధిస్తారో ఈ ఘటన నిరూపించింది.ఎపోలీసుల రంగ ప్రవేశంఅనుమతి లేకుండా శవాన్ని వెలికితీసినందుకు మొదట జితు ముండాపై కేసు నమోదు చేయాలని పోలీసులు భావించారు ,పరిస్థితి తీవ్రతను, అతని అమాయకత్వాన్ని అర్థం చేసుకున్న పోలీసు ఉన్నతాధికారులు కేసు నమోదు చేయొద్దని ఆదేశించారు,సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి, జితు ముండాకు తక్షణమే మరణ మరియు వారసత్వ ధ్రువీకరణ పత్రాలు అందేలా ఏర్పాట్లు చేశారు. గిరిజనులలో అమాయకత్వం అధికారులకు కనువిప్పు ఎజితు ముండా చేసిన పని సమాజానికి వింతగా అనిపించవచ్చు, కానీ అది వ్యవస్థ విసిరిన వికృత చేష్టలకు సమాధానం, నిబంధనలు మనుషుల కోసం ఉండాలి కానీ, మనుషులే నిబంధనల కోసం బలి కాకూడదని ఈ ఘటన మనకు గుర్తు చేస్తోంది.

# పేద రోగులకు అండగా ఆసుపత్రి

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే ధన్ పాల్




నిజామాబాద్ ఏప్రిల్28:( విజన్ ఆంధ్ర ) పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని, అవసరమైన వారికి నిమ్స్ లో ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పలువురికి ఎల్ వోసీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజక వర్గంలో అర్హులైన పేదలకు ఎల్ వోసీ ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని మాలపల్లి కి చెందిన అహ్మది బేగం నరాల సంబంధిత వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రూ.5 లక్షల ఎల్ వోసీ అందజేశామన్నారు. పార్టీలకతీతంగా ప్రజల ప్రాణాలను కాపాడటమే తన కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ గొడుగుల పంపిణీ



ములుగు ఏప్రిల్ 28;విజన్ ఆంధ్ర ప్రతినిధి జిల్లా కేంద్రంలో ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ పెద్ద గొడుగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ములుగు లయన్స్ క్లబ్లో నూతనంగా చేరిన యేలగందుల మోహన్, వలస మధు, దొంతి రెడ్డి సురేందర్ రెడ్డి వీరి చేతుల మీదుగా చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేయడం జరిగినదని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో చిరు వ్యాపారులు ఎండ వేడికి తట్టుకోలేక అవస్థలు పడుతున్నరు, వారికి కొంత ఉపశమనం కోసం ఈ యొక్క గొడుగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సందర్భంగా గొడుగులు తీసుకున్న చిరు వ్యాపారులు మాట్లాడుతూ మా యొక్క బాధను అర్థం చేసుకొని మాకు గొడుగులు ఇచ్చి ఎండ నుండి ఉపశమనం కల్పించినందుకు ములుగు లయన్స్ క్లబ్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు సెక్రటరీ చుంచు రమేష్, ట్రెజరర్ ఆడేపు రాజు,, కొండి సాంబశివ జెడ్ సి (ఎలెక్ట్ ), మేరుగు రమేష్ ఐపిపి, సానికొమ్ము రవీందర్ రెడ్డి పిఆర్సి, లయన్ సోమ నరసయ్య, ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు అధికారులు



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్రా); జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన భవేశ్ మిశ్రా ను పలువురు అధికారులు, మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ లో నూతన కలెక్టర్ ను, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా ఏఎస్పీ సాయికిరణ్, పలువురు జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించారు. శాలువాలతో సన్మానించారు. తమని తాము కలెక్టర్ కు పరిచయం చేసుకొని, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ స్వీయ నమోదు ప్రక్రియ చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్రా);జిల్లా ప్రజలు జనగణన 2027లో భాగంగా నిర్వహిస్తున్న స్వీయ నమోదు (ూవశ్రీట జుఅబవఎవతీ్‌అశీఅ) ప్రక్రియను తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన 2027, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై పాత్రికేయులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జనగణన దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, జనాభా గణాంకాల ఆధారంగానే ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ విధానాలను రూపొందిస్తాయని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా పాల్గొని సరైన సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. జనగణన ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో "ఇండ్ల జాబితా, ఇండ్ల గణన (ూూ)" కార్యక్రమాన్ని చేపట్టి, మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని చెప్పారు. రెండో దశ జనాభా గణనను 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో ప్రజలకు "సెల్ఫ్ ఎన్యుమరేషన్" సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ష్ట్రజూం://ఒవ.ఎవఅంబం.ఏ్రశీజ.అఅ పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి కుటుంబ సభ్యుల వివరాలు సహా మొత్తం 33 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. నమోదు పూర్తైన అనంతరం లభించే 11 అంకెల "ూజు ×ఱ"ను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వీయ నమోదు పూర్తి చేసిన కుటుంబాలు మే 11 తర్వాత ఇంటికి వచ్చు ఎన్యుమరేటర్లకు ూజు ×ఱ చూపిస్తే సరిపోతుందని, దీంతో గణన ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సీపీఓ జీవరత్నం, డీపీఆర్వో విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

## ఐకేపీ ఏపీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం



నిజామాబాద్, ఏప్రిల్ 28 :(విజన్ ఆంధ్ర) ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల అలసత్వం వహించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, భీంగల్ మండల ఐకేపీ ఏపీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. భీంగల్ మండలం పల్లికొండ, భీంగల్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పల్లికొండ కొనుగోలు కేంద్రం నిర్వహణలో లోటుపాట్లు నెలకొని ఉండడాన్ని కలెక్టర్ గమనించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయకపోవడం, రిజిస్టర్ అందుబాటులో లేకపోవడం వంటి లోపాలను గుర్తించిన కలెక్టర్ కేంద్రం నిర్వాహకులపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వహణ తీరు ఇలాగే ఉంటే కమీషన్ నిలిపివేస్తామని, వచ్చే సీజన్ నుండి సెంటర్ ను కేటాయించబోమని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఏపీఎం కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశాలలో విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తెచ్చిన రైతులను పలుకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాయిశ్చర్ యంత్రం ద్వారా తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ధాన్యం బస్తాలను తూకం వేస్తున్న వేయింగ్ మిషన్ పనితీరును నిశిత పరిశీలన జరిపారు. తరుగు, కోత వంటివి లేకుండా, రైతులు ఏ దశలోనూ నష్టపోకుండా పక్కాగా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. 17శాతానికి లోబడి తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం జరిపించి, మిల్లులకు తరలించాలని సూచించారు. వెదర్ యాప్ ఆధారంగా వాతావరణ పరిస్థితుల గురించి ముందస్తుగానే రైతులకు వివరాలు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. ట్రక్ షీట్లను వెంటదివెంట తెప్పించుకుంటూ, ట్యాబ్ ఎంట్రీలను వేగంగా జరిపించాలని, తద్వారా సకాలంలో రైతుల ఖాతాలలో బిల్లులు జమ అవుతాయని అన్నారు. తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్, స్థానిక అధికారులు ఉన్నారు.

# మంత్రి సీతక్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, ఏప్రిల్ 28 :( విజన్ ఆంధ్ర ) రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో మంత్రి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఇంచార్జి మంత్రి పాల్గొననుండగా, కలెక్టర్ ఆడిటోరియంను సందర్శించారు. ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, డీఆర్డీఏ సాయన్న, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీడబ్ల్యూఓ పద్మ తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా.. చదువుకు దగ్గరగా ఉండాలి


## –కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (విజన్ ఆంధ్ర ) బాలల రక్షణ, వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా టీనేజ్ గర్భాల నివారణ, ఎలోప్‌మెంట్, డ్రగ్స్ నివారణ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత "డ్రగ్స్‌కు దూరంగా – చదువుకు దగ్గరగా" ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టీనేజ్ గర్భాలు, బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటుందని, ఇలాంటి అనర్థాలపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు, కేసుల బారిన పడకుండా పాఠశాలల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న బాలల కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ సింగ్ రాథోడ్, ప్రిన్సిపల్ లలిత, డిసిపీఓ రాజేంద్ర ప్రసాద్, ఇతర అధికారులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రమాదకర స్థాయికి ఎండలు

## ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (విజన్ ఆంధ్ర) తెలంగాణలో ప్రమాదకర స్థాయికి ఎండలు..ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా లో తీవ్ర ఎండల వల్ల ప్రజలు పరేషాన్ అవుతున్నారు...జిల్లా కేంద్రం లో జన సంచారం తగ్గింది..ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్తెలంగాణలో ఎండల తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరింది. ఆదిలాబాద్ జిల్లా లో సోమవారం జైనథ్ బోరజ్ మండలాల్లో ఏకంగా 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదై రికార్డు సృష్టించింది. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉత్తర తెలంగాణలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండటంతో వాతావరణ శాఖ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మధ్యాహ్నం 11 గంటల ల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావొద్దని హెచ్చరించింది.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహణ

## జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప



గద్వాల ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర)ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి ద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమాన్ని మల్దకల్ గ్రామ రైతు వేదికలో నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరప్ప మాట్లాడుతూ రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ మధ్య అనుసంధానం పెంపొందించడమే లక్ష్యమని, ఆధునిక సాంకేతికతలను రైతులకు చేరవేసి దిగుబడులు, ఆదాయం పెంచడంలో ఇది దోహదపడుతుందని వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. బి. ప్రశాంత్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, పంట మార్పిడి, మార్కెట్ గిరాకీ ఉన్న పంటల సాగుపై సూచనలు ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించగా, ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రవీణ్ మినుములు, కందుల పంటలలో వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన రకాలతో నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా ఆదాయం పెంపుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపరచడం, మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, రసాయన వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, పాలెం శాస్త్రవేత్తల బృందం, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చైల్డ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం




నిజామాబాద్ ఏప్రిల్28:( విజన్ ఆంధ్ర)నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., గారి ఆదేశానుసారంగా, నిజామాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చైల్డ్ సేఫ్టీ అంశంపై గా= జూనియర్ కళాశాల మరియు విక్టర్ జూనియర్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డబ్ల్యూఎస్ఐ పుష్పావతి, కో–ఆర్డినేటర్ రోజా, భరోసా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, బాలల రక్షణ, లింగ సమానత్వం, పితృస్వామ్యం, జెండర్ బైయాస్, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన మరియు భరోసా సెంటర్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు తమ హక్కులపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని, పితృస్వామ్య భావనలు మరియు జెండర్ వివక్షను గుర్తించి ఎదుర్కోవాలని, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను గ్రామ స్థాయిలో మరింత విస్తరించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.

# సెల్ఫ్ స్టేజ్ క్యాప్చర్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు కలెక్టర్ పిలుపు

## క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశం



నిజామాబాద్, ఏప్రిల్ 28 :( విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పథకంలో పారదర్శకతను పెంపొందించేందుకు "సెల్ఫ్ స్టేజ్ క్యాప్చర్ సిస్టమ్"ను అమలు చేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ విధానం ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ దశలను వారే స్వయంగా మొబైల్ ఫోన్ ద్వారా ఫోటోలు తీసి, ప్రభుత్వ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించబడిందని తెలిపారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీలో ఎంపీడీఓలు, తహసిల్దార్లు, హౌసింగ్ ఏ.ఈలతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ సెల్ఫ్ స్టేజ్ క్యాప్చర్ విధానం గురించి కలెక్టర్ ప్రస్తావిస్తూ, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఈ విధానంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ విధానంలో ఇందిరమ్మ లబ్ధిదారులు పునాది దశ, గోడల నిర్మాణం, పైకప్పు, పూర్తి స్థాయిలో నిర్మాణం వంటి నాలుగు దశలలోనూ ఫోటోలను వారే స్వయంగా తీసి ఇందిరమ్మ ఇల్లు పోర్టల్ లో అప్‌లోడ్ చేసే వెసులుబాటు కల్పించారని అన్నారు. ఇవి సంబంధిత అధికారులకు నేరుగా చేరి, నిర్మాణ పనుల పురోగతిని వేగంగా పరిశీలించేందుకు ఉపకరిస్తుందని, సంబంధిత పంచాయతీ కార్యదర్శి, వార్డు అధికారి, హౌసింగ్ అధికారి వచ్చే వరకు వేచి చూడాల్సిన అవసరం లేకుండా లబ్ధిదారులే సెల్ఫ్ స్టేజ్ క్యాప్చర్ సిస్టమ్ ద్వారా అప్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. దీనివల్ల లబ్ధిదారులకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిభారం ఉండదని, నిర్మాణ దశల ధృవీకరణ వేగవంతం అవుతుందని, నిధుల విడుదలలో అనవసర జాప్యం నివారించబడుతుందని కలెక్టర్ సూచించారు. అన్నింటికి మించి ఈ పథకం అమలులో పారదర్శకత పెంపొందించబడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని లబ్దిదారులు సెల్ఫ్ స్టేజ్ క్యాప్చర్ సిస్టమ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# 30న ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ ను విజయవంతం చేయాలి

## జిల్లా ఇన్చార్జి డిఆర్వో వెంకటపతి



కడప, ఏప్రిల్ 28 (విజన్ఆంధ్ర:) ఈ నెల 30వ తేదీన కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిసరాల్లోని అదీప్ ల్యాబొరేటరీ యూనిట్ లో నిర్వహిస్తున్న ఆఫ్–సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ చేపట్టి. విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి డిఆర్వో వెంకటపతి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్రంలో ఆయిల్, కెమికల్ ఉత్పత్తి కేంద్రాల్లో విపత్తులను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించే.. "ఆఫ్–సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహణ"పై ఏపీఎస్ డిఎంఏ అధికారులు అన్ని జిల్లాల సంబందిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి, ఇండస్ట్రీస్ ఇన్స్పెక్టర్ చీఫ్ చిన్నారావ్ సంబందిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఎస్ అన్ని జిల్లాల అధికారులతో ఆయిల్, కెమికల్ విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనే చర్యలపై అవగాహనను పెంచే ఆఫ్–సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం ఇన్చార్జి డిఆర్వో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ గారి సూచనల మేరకు, జిల్లా వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల నిర్వహణ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఈ నెల 30వ తేదీన ఆఫ్–సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ప్రక్రియ.. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (NDMA) మార్గదర్శకాల ప్రకారం నిర్వహించబడు తుందన్నారు. జిల్లాలోని కొప్పర్తి పరిశ్రమల ప్రాంతంలో ఉన్న "అదీప్ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్" మరియు సమీపంలోని పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం జరుగు తుందన్నారు. ఈ మాక్ డ్రిల్ ప్రక్రియలో భాగంగా. అగ్ని ప్రమాదం, ప్రమాదకర రసాయనాల లీకేజీ వంటి అత్యవసర పరిస్థితులను మోడల్ రూపంలో ప్రదర్శించి, సంబంధిత విభాగాల సమన్వయాన్ని పరీక్షించనున్నారన్నారు. మాక్ డ్రిల్ సమయంలో కొప్పర్తి పరిసర ప్రాంతాల్లో భద్రతా కారణాల రీత్యా కొన్ని పరిమితులు అమలులో ఉంటాయన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, అధికారుల సూచనలను పాటిస్తూ ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ మాక్ డ్రిల్ పూర్తిగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగమే అని ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న ఈ విన్యాసానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, ఇండస్ట్రీస్ ఇన్స్పెక్టర్ చీఫ్ చిన్నారావ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇండస్ట్రీస్, విద్యుత్, ఫైర్, ఆర్టీవో, వ్యవసాయ అనుబంధ శాఖలు తదితరులు పాల్గొన్నారు


# శాస్త్ర సాంకేతిక ఫలాలు రైతులకు అందినప్పుడే సాగు లాభసాటి

## – జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (విజన్ ఆంధ్ర) వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలు, పరిశోధనల ఫలాలు క్షేత్రస్థాయిలో సామాన్య రైతులకు చేరినప్పుడే సాగు లాభసాటిగా మారుతుందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లో స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన "ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం – 2026–27" సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా, రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించేలా శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు తగిన సలహాలు అందించాలని కోరారు. ముఖ్యంగా అకాల వర్షాలు, పురుగుల ఉధృతిని తట్టుకునే వంగడాల గురించి రైతులకు వివరించాలని, 'ల్యాబ్ నుంచి ల్యాండ్ వరకు' అనే నినాదంతో శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయి పర్యటనలు పెంచాలని ఆదేశించారు. సాగులో డ్రోన్ల వినియోగం, నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం వంటి సాంకేతిక అంశాలపై రైతులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటలు, అంతర పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సమన్వయంతో పని చేసి విత్తన శుద్ధి నుండి పంట కోత వరకు రైతులకు అండగా నిలవాలని, ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం సోయాబీన్ విత్తనోత్పత్తి, సోయాబీన్ చీడ పీడలకు సంబంధించిన అవగాహన కరదీపికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, పి.జె.టి.ఎస్.ఏ.యు పరిశోధన సంచాలకులు డా. ఎం. బాల్ రాజ్, విస్తరణ సంచాలకులు డా. యాకాద్రి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. శ్రీధర్ చౌహాన్, వ్యవసాయ మిషనరేట్ ప్రతినిధి అనిత, జిల్లా వ్యవసాయ శాఖ, వివిధ జిల్లాల అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రచారంలో సమాచార శాఖను తీర్చిదిద్దాలి



హైదరాబాద్, ఏప్రిల్ 28: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే సమాచార పౌర సంబంధాల శాఖ తన ప్రచార శైలిని మరింత ఆధునీకరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం అన్నారు. ఐఅండ్ పీఆర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డిని మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టీఎస్జేయూ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా నారగౌని పురుషోత్తం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమాచార శాఖది కీలక పాత్ర అని నొక్కి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి, ప్రచార విభాగాలను బలోపేతం చేయడం ద్వారా పథకాల లబ్ధిని ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని ఆయన ఆకాంక్షించారు. అనుభవజ్ఞులైన ముకుంద రెడ్డి నేతృత్వంలో శాఖ కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంపై కూడా కమిషనర్ సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ముత్యం ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొని కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ ఇంధనాల కొరత లేదు

## – జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, ప్రజలకు అవసరమైన మేర నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అడిషనల్ కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రుతో కలిసి చమురు కంపెనీల సేల్స్ అధికారులు, బంక్ డీలర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెట్రోల్, డీజిల్ ఇంధన సరఫరా సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రవాణా ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో పెట్రోల్ బంకుల వద్ద ఇంధన లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా బ్లాక్ మార్కెటింగ్ లేదా కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి నిల్వలను దాచిపెట్టి వినియోగదారులను ఇబ్బంది పెడితే, వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠినమైన కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను లేదా పుకార్లను నమ్మి ప్రజలు భయాందోళనకు గురై బంకుల వద్ద రద్దీ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందు చమురు కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన గూగుల్ మీట్‌లో, డిపోల నుండి బంకులకు చేరుతున్న సరఫరా తీరుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నందిని, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు, జిల్లా పెట్రోల్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి


## అభ్యర్థులు హాల్ టికెట్ లోని సూచనలను పక్కాగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర)నీట్ పరీక్షను ఎలాంటి చిన్న తప్పిదం కూడా లేకుండా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 936 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నీట్ నిర్వహించే నాలుగు పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, గతేడాది మాదిరే పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ లోనీ నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పరీక్ష రాసేందుకు రావాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి విధిగా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి కేంద్రంలో సిఎస్, అబ్జర్వర్లు, ఇతర సిబ్బందితోపాటు తహసిల్దార్ స్థాయి అధికారులు, ఎస్సై, ఒక గన్మెన్, నలుగురు కానిస్టేబుల్స్ తో కూడిన పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో ఆపరేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, తదితర అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ తరఫున సకాలంలో బస్సులను నడపాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులకై అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రాథమిక వైద్యం, అంబులెన్స్, ఫైర్ వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డీవో శ్రీనివాసరావు, నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనలో జిల్లా కలెక్టర్ ముందడుగు



గద్వాల ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జనగణన 2027లో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వయంగా ఆన్‌లైన్‌లో తన వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రజలు కూడా డిజిటల్ స్వీయ గణనను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం ఉందని, కేవలం 15 నిమిషాల్లో వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. వివరాలు నమోదు చేసిన తర్వాత ఇచ్చే సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడి (ఎస్ ఈ ఐ డి)ను ఎన్యూమరేటర్లకు చూపిస్తే సరిపోతుందని తెలిపారు. ప్రజలు ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని, అందరి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు.


# ప్రతి కేసులో బాధితులకు పూర్తి న్యాయం చేయాలి

## జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు




గద్వాల ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో నేరాల నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొ న్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు నాణ్యత, నేరాల నియంత్రణ అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా చూసి నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయడం పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. కేసుల విచారణలో జాప్యం లేదా నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరిస్తూ, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేసి, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా ఎల్లప్పుడూ విజిబుల్ పోలీసింగ్ ఉండేలా చూడాలని ఆదేశించారు.అలాగే రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ముఖ్యంగా సైబర్ నేరాల నివారణకు గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అక్రమ గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి అవి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, దొంగిలించిన సొత్తును బాధితులకు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.అదనంగా, ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహించబడుతున్న చైల్డ్ అండ్ ఉమెన్ సేఫ్టీ వీక్ కార్యక్రమాలను ప్రతి మండలంలో సమర్థవంతంగా నిర్వహించాలని, డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా యువత, ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, డీఎస్పీ గద్వాల వై. మొగిలయ్య , సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు,

# .జర్నలిస్ట్ సంఘాల పేరుతో వసూళ్ళకు పాల్పడితే ఉపేక్షించేది లేదు..



ములుగు ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : జర్నలిస్ట్ సంఘాల పేరుతో వసూళ్ళకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యూ జే బిఐ జే యు) ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి. షఫీ అహ్మద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు పిట్టల మధుసూదన్, టి యు డబ్ల్యూ జే-143 జిల్లా కన్వీనర్ దూడబోయిన రాకేష్ ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. జర్నలిస్ట్ సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ట్రేడ్ యూనియన్లు, ప్రెస్ క్లబ్ లకు మాత్రమే చట్టబద్దత ఉందని తెలిపారు. జాక్ ల పేరుతో జర్నస్టుల ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ములుగు జిల్లాలో గుర్తింపు పొందిన యూనియన్లు వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం వేర్వేరు వేదికలపై తమ గళాన్ని వినిపిస్తున్నా ఒకే నినాదానికి కట్టుబడి ఉన్నాయని అన్నారు. కానీ, కొందరు అసంబద్ధమైన నిర్ణయాలు తీసుకుంటూ జర్నలిస్టుల మధ్య చీలికలు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. సమిష్టిగా ఉంటేనే బలమన్నారు. ఎలాంటి నిబద్దత, గుర్తింపు లేని సంఘాల పేరుతో విడిపోయి సమాజంలో చులకన కావొద్దని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ జేఏసీ పేరుతో జర్నలిస్టు సంఘాలు లేవని యూనియన్ల సహకారంతోటే సమస్యల పరిష్కారం జరుగుతాయన్నారు. యూనియన్లకు సంబంధం లేకుండా జేఏసీని ఏర్పాటు చేయడం హాస్యాస్పదమన్నారు. వ్యక్తిగత హోదాలు, పదవుల కోసం జర్నలిస్టుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడం హేయమైన చర్యలు అని అన్నారు.

# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌ను జిపిఓఏ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిశారు



చౌటకూర్ ఏప్రిల్ 28( విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండలంలోని గ్రామ పంచాయతీ అధికారులు సంగారెడ్డి జిల్లా గ్రామ పంచాయతీ అధికారులు ట్రేడ్ యూనియన్ గ్రూప్ (జిపిఓఏ టి జి ) నూతన కలెక్టర్ గౌరవ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు తమ సంఘ సమస్యలు, గ్రామీణ అభివృద్ధి విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎన్. సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మణ్, జిల్లా సలహాదారులు డి. సంతోష్ కుమార్, దేశ్ పాండేలు, జిల్లా సహాయకార్యదర్శిలు శివరామకృష్ణ, శివరాం, మహిళా జిపిఓ సంఘం అధ్యక్షురాలు ఎం. సుజాత, సాయి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ గ్రామ పాలన అధికారుల సమస్యలను శ్రద్ధగా విని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కలయిక ద్వారా గ్రామీణ ప్రభుత్వ యంత్రాంగం, ప్రజల మధ్య మరింత సన్నిహిత సంబంధం ఏర్పడుతుందని అసోసియేషన్ నాయకులు అభిప్రాయపడ్డారు. జిల్లా అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్య అత్యంత దారుణం

## అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేళ్ల



కడప, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పరిధిలోని వీ.కోట మండల ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్య అత్యంత దారుణం, సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నదని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేళ్ల వెంకట సుబ్బారెడ్డి తీవ్రంగా ఖండించారు జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేస్తున్న విలేకరిపై దాడి చేసి అత్యంత కిరాతకంగా నడిరోడ్డుపై చంపడం క్షమించరాని విషయమన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం ఇస్తున్న కుప్పం నియోజకవర్గంలోని వీ.కోటలో విలేకరిని వేట కొడవలితో నరికి చంపడం అనేది పత్రిక స్వేచ్ఛను హరించడమే అని అన్నారు ఇటువంటి దుండగులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని, అదేవిధంగా ఇలాంటివారిని ఎన్కౌంటర్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు ఇటీవల సుప్రీంకోర్టు ధర్మాసనం పాత్రికేయుల పై దాడులు చేసిన వారిని తిట్టిన, కొట్టిన వారి విధులను ఆటంకపరిచిన 50 వేల రూపాయల జరిమానా, విధిస్తూ ఐదు సంవత్సరాలు శిక్ష పడేలా తీర్పు చేయడం జరిగిందని కానీ ఇలాంటి దుర్మార్గులకు ఈ శిక్ష వారికి సరిపోదని వారినీ ఎన్కౌంటర్ చేయడమే నిజమైన శిక్షని ఆయన అన్నారు రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు మరెక్కడ పునరావతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, చనిపోయిన విలేఖరి జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దుంపల ఓబుల్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు నాగేళ్ల. రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు

# రైతు బజార్లలో దళారుల ప్రమేయం ఉండకూడదు

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలోని రైతు బజార్లలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, కేవలం అసలైన రైతులు మాత్రమే తమ ఉత్పత్తులను విక్రయించేలా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యానవన, మార్కెటింగ్ శాఖ అధికారులతో రైతు బజార్ నిర్వహణపై ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైతు బజార్లలో దళారులు చొరబడకుండా నిరంతరం నిఘా ఉంచాలని, కేవలం గుర్తింపు పొందిన రైతులకే స్టాళ్లు కేటాయించాలని సూచించారు. బహిరంగ మార్కెట్ ధరల కంటే రైతు బజార్లలో ధరలు తక్కువగా ఉండేలా చూడాలని, ప్రతిరోజూ నిర్ణయించిన ధరల పట్టికను వినియోగదారులకు కనిపించే విధంగా బోర్డులపై ప్రదర్శించాలని ఆదేశించారు. తూకాల్లో ఎలాంటి మోసాలు జరగకుండా అన్ని స్టాళ్లలో తప్పనిసరిగా డిజిటల్ తూకపు యంత్రాలనే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రైతు బజార్లకు వచ్చే రైతులకు, కొనుగోలుదారులకు ఇబ్బంది కలగకుండా షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలని, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రైతు బజార్ల ద్వారా అటు రైతులకు ఆర్థిక లాభం, ఇటు సామాన్యులకు ఉపశమనం కలగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ఆయన వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానన్, ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, రైతు బజార్ ఎస్టేట్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష

## లాటరీ విధానం ద్వారా డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఎంపిక



నిజామాబాద్, ఏప్రిల్ 28 : (విజన్ ఆంధ్ర )ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన ఇళ్ళను లబ్దిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ తదితరులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసిల్దార్లు, హౌసింగ్ ఏ.ఈలతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి విడతలో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకురాని వారి మంజూరీలను రద్దు చేసిన చోట, వారి స్థానంలో అర్హులైన కొత్త వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ వారం రోజుల్లోపు పూర్తి చేయాలని గడువు విధించారు. ఇందిరమ్మ కమిటీలను సంప్రదించి ఆసక్తి కలిగిన అర్హులను గుర్తించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. రెండు పడక గదుల ఇళ్ళ స్థితిగతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ తక్షణమే సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తైన చోట డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు కోసం లాటరీ విధానం ద్వారా లబ్దిదారులను ఖరారు చేయాలని, వీడియోగ్రఫీ మధ్యన జిల్లా అధికారుల సమక్షంలో పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. కాలమ్స్ దశ వరకు నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు కూడా లబ్దిదారులను లాటరీ ద్వారా ఖరారు చేసి, ప్రజాప్రతినిధులతో పంపిణీ చేయిన్చాలన్నారు. కాగా, ఇదివరకు నివేశన స్థలాలు పంపిణీ చేసి, ప్రొసీడింగ్ లు అందించిన వారికి ఎక్కడైనా పట్టాలు ఇవ్వకపోతే తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు పలుచోట్ల అటవీ సంబంధిత సమస్యలు నెలకొని ఉన్నాయని, వాటిని క్షేత్రస్తాయిలోనే పరిష్కరించాలని తహసిల్దార్లకు మార్గనిర్దేశం చేశారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ నుండి నల్ల మట్టి, చెరువుల నుండి పూడిక మట్టిని వ్యవసాయ అవసరాల కోసం రైతులు ఉచితంగా తరలించుకునేలా అనుమతించాలని తహసిల్దార్లకు సూచించారు. అయితే జిల్లా వరకే తరలించాల్సి ఉంటుందని, ఒకే మార్గంలో వందల కొద్దీ వాహనాలు రాకపోకలు సాగించకుండా నియంత్రించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ పక్కాగా పర్యవేక్షణ జరపాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపీడీఓలు, తహసిల్దార్లను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, హౌసింగ్ పీ.డీ గంగాధర్, ఏ.ఈ నివర్తి తదితరులు పాల్గొన్నారు.

# భూక్య ప్రతాప్ సింగ్ సి ఆర్ టి టీచర్ అకాల మరణం

## మూడు చిన్నారుల భవిష్యత్తు చీకటిలో

## ప్రభుత్వం తక్షణం స్పందించాలంటూ పలువురి విజ్ఞప్తి



ములుగు ఏప్రిల్ 28;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు మండల రాయినిగూడెం గ్రామంలో ఇటీవల హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. చిన్న వయసులోనే ప్రతిభతో "దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ అవార్డు గ్రహీత"గా నిలిచిన భూక్య ప్రతాప్ సింగ్, హార్ట్ స్ట్రోక్ కారణంగా ఆదివారం ఉదయం 6 గంటలకు ఏప్రిల్ 26న ఆకస్మికంగా కన్నుమూశాడు. ఈ సంఘటనతో గ్రామం మొత్తం విషాదంలో మునిగిపోయిందిగిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే సి.ఆర్.టి బయోసైన్స్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ప్రతాప్ సింగ్, తన తెలివితేటలతో అందరి ప్రశంసలు పొందాడు. భవిష్యత్తులో పెద్ద స్థాయికి ఎదిగి కుటుంబాన్ని నిలబెట్టాలని కలలు కనిన యువకుడు ఇలా అకాలంలో మాయమవడం ప్రతి ఒక్కరిని కలచివేస్తోందిఅయితే, ఈ ఘటనలో అత్యంత హృదయ విదారక విషయం అతని కుటుంబ పరిస్థితి. ఇద్దరు చిన్నారి ఆడపిల్లలు, కేవలం ఆరు నెల పసిబిడ్డడ తండ్రి ప్రేమను అర్థం చేసుకునే లోపే అనాథలయ్యారు. కుటుంబానికి ప్రతాప్ సింగ్ ఒక్కరే ఆదారం కావడంతో, ఇప్పుడు ఆ కుటుంబం నిస్సహాయ స్థితిలో ఉందిరోజువారీ జీవనం కూడా కష్టంగా మారిన ఈ కుటుంబం, సహాయం కోసం ఎదురు చూస్తోంది. ''ఈ చిన్నారుల భవిష్యత్తు ఏమవుతుంది?" అన్న ప్రశ్న ప్రతి ఒక్కరి హృదయాన్ని తట్టుతోంది. గ్రామస్థులు, స్నేహితులు కన్నీటి పర్యంతమవుతూ, ప్రభుత్వాన్ని తక్షణం స్పందించాలని కోరుతున్నారు.ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం, పిల్లలకు విద్యా భరోసా, కుటుంబానికి ఉపాధి కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక ప్రతిభావంతుడి మరణం మాత్రమే కాదుడ మూడు చిన్నారుల భవిష్యత్తు చీకటిలో మిగిలిపోకుండా చూడడం సమాజం మరియు ప్రభుత్వ బాధ్యతగా నిలుస్తోంది.ప్రతాప్ సింగ్ ఇక లేరుడ కానీ అతని కుటుంబానికి అండగా నిలబడే చేయి ఇప్పుడైనా ముందుకు రావాలి.

# రోడ్డు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

## - కాటారం సబ్ డివిజన్ పరిధిలో పోలీసుల చర్యలు

కాటారం, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు రహదారి భద్రత పెంపొందించేందుకు కాటారం సబ్ డివిజన్ పరిధిలో ప్రమాద ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కాటారం సబ్ డివిజన్ డీఎస్పీ సూర్యనారాయణ పర్యవేక్షణలో ఈ చర్యలు చేపట్టారు. కమలాపూర్ క్రాస్ నుండి కాళేశ్వరం వరకు ఉన్న రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ బోర్డుల ద్వారా వాహనదారులకు ముందస్తు సమాచారం అందించి ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం నివారించాలని, జాగ్రత్తగా వాహనాలు నడపాలని పోలీసులు సూచించారు.

# మోస్రాలో విషాదం.. వడ్లకుప్పను స్కూటీ ఢీకొని యువతి మృతి




నిజామాబాద్ ఏప్రిల్28:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలోని నాందేవ్‌వాడకు చెందిన యువతి దేవిరెడ్డి మోస్రాలో ఉన్న తన బంధువుల ఇంటికి సోదరితో కలిసి ఆదివారం ఉదయం వెళ్లింది. అనంతరం రాత్రి 8 గంటల సమయంలో వీరు స్కూటీపై నిజామాబాద్‌కు తిరిగి ప్రయాణమయ్యారు. అయితే మోస్రా శివారులో వడ్లకుప్పను వీరి స్కూటీ ఢీకొనగా వెనుక కూర్చున్న యువతి ఒక్కసారిగా రోడ్డుపై పడిపోయింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. దీనికి సంబంధించి వర్ని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ ఉత్తమ్ ఠాకూర్ కు సన్మానం



మల్కాజిగిరి, ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్ర): టీపీసీసీలీగల్ సెల్ స్టేట్ కన్వీనర్‌గా ఎంపికైన హైకోర్టు న్యాయ వాది ఉత్తమ్ ఠాకూర్ ను మంగళవారం మౌలాలి186 డివిజన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు కలిసి, పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించి హృద యపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో 186 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, జనరల్ సెక్రెటరీ వకీలు సలీమ్, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు హమీద్, యూసుఫ్, భాస్కర్, చందు, షకీల్, ప్రేమ్ భీమ్ రాజ్, కృష్ణ, జైల్, అత్తర్, యాకూబ్, రమేష్, మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, శ్యామ్, లక్ష్మణ్, గాంధీనగర్ కాలనీ ప్రెసిడెంట్ బొడంపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మల్కాజిగిరిలో 'సర్' మ్యాపింగ్ ఎన్రోల్ మెంట్ ప్రారంభం



మల్కాజిగిరి, ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి జోనల్ కమీషనర్ & ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి సంచిత్ గ్యాంగ్వార్ ఐఏఎస్ ఆదేశాల మేరకు మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ అధికారులు ఇంటింటి ఎలక్టరోల్ 'సర్' మ్యాపింగ్ ఎన్రోల్ మెంట్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా మీర్జాలగూడలో 8 మంది బూత్ లెవల్ అధికారులు వారికి కేటాయించిన ప్రాంతాలలో ఇంటింటి సర్వే నిర్వహిం చారు. మీర్జాలగూడ ప్రాంతంలో కాంగ్రెస్ నాయ కుడు టి.వెంకటేశ్ యాదవ్ ఇంటిని అధికారులు సందర్శించి కుటుంబసభ్యుల వివరాలు అడిగి తెలుసుకుని 'సర్' ఎన్రోల్మెంట్ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్, ఆఫీసర్ చింత శ్రీనివాస్, నర్సింగ్ రావు, సరిత, వెంకటేష్, అబ్బాస్, అలీ, ప్రశాంత్, స్వప్న, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల సమీపంలో మత్తు పదార్థాలు అమ్మ రాదు




ములుగు ఏప్రిల్ 28;విజన్ ఆంధ్ర ప్రతినిధి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, ములుగు మండలంలోని పాఠశాలల సమీపంలో ఉన్న దుకాణాలపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న షాపులను నార్కోటిక్ డాగ్ సహాయంతో సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగాషాప్ యజమానులకు మత్తు పదార్థాలు అమ్మరాదని పోలీసులు కఠినంగా హెచ్చరించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది , నార్కోటిక్ డాగ్ హ్యాండ్లర్ రమేష్ పాల్గొన్నారు.

# లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన : షి టీం



ములుగు ఏప్రిల్ 28;విజన్ ఆంధ్ర ప్రతినిధి గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ ములుగులో 'షీ టీమ్స్' ఆధ్వర్యంలో మహిళలు,పిల్లల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటుచేసితెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా,99 రోజుల ప్రత్యేక కార్యాచరణను పురస్కరించుకొని మంగళవారం గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలో మహిళలు, పిల్లల భద్రత,లింగ సమానత్వం,బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ములుగు జిల్లా షీ టీమ్ ఇంచార్జ్ డి.ఎస్.పి కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, పిల్లల భద్రతకు సంబంధించి పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ మహిళలు వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 8712576528 కు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, బాధితులు ఎలాంటి భయం లేకుండా ముందుకు రావాలని డి.ఎస్.పి కిషోర్ కుమార్ హామీ ఇచ్చారు. స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురైనప్పుడు సై బర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. సమాజ అభివృద్ధికి లింగ సమానత్వం కీలకమైన అంశమని పేర్కొన్నారు. మహిళలు, పురుషులు సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బాలికలకు విద్య, ఆరోగ్యం,భద్రత కల్పించడం ద్వారా సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. ఇవి ఆరోగ్య సమస్యలు, విద్యలో అంతరాయం,ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తాయని చెప్పారు. చట్టపరంగా బాల్య వివాహాలు నిషేధించబడినవని తెలిపారు. కాబట్టి 18 సంవత్సరాల లోపు బాలికల వివాహాలు జరగకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలపై సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా హెల్ప్‌లైన్ నంబర్ 1098 కు సమాచారం అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, ఎస్ ఐ మౌనిక, కానిస్టేబుల్ మొగిలి మహిళా కానిస్టేబుల్ చైతన్య , నవ్య పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్న విద్యాశాఖ అధికారి. ఎస్ఎఫ్ఐ




ములుగు ఏప్రిల్ 28;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు:-సమాచార హక్కు చట్టాన్ని తుంగలోకి తొక్కుతున్న విద్యాశాఖ అధికారులు పై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలలో ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న కొన్ని ప్రైవేట్ పాఠశాలకు సమాచార హక్కు చట్టం వేసి వారి యొక్క సమాచారాన్ని తీసుకున్నమని వేస్తే ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదనిన్నారు. ప్రైవేటు యజమాను లు ,విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై విద్యార్థులకు విద్యార్థులకు మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు.

## పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా

### పెట్రోల్, డీజిల్ నిల్వలపై ప్రజలు ఆందోళన చెందవద్దు
### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ): పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా వుందని, ప్రజలు ఆందోళన చెందవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో ఇంధనం వున్నప్పటికి లేదని నిరాకరించినా, లేదా అధిక ధరలకు విక్రయించినా, వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ లేదని, ఏ ఒక్కరూ భయపడాల్సిన పనిలేదని, ఎవరూ అపోహలు నమ్మి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవద్దని, అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని కోరారు. ఇంధన సరఫరాలో అంతరాయం కలగ కుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## దుబ్బాక కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



(విజన్ ఆంధ్ర )దుబ్బాక రిపోర్టర్: దుబ్బాక పట్టణంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే గారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ప్రత్యేక ఆశీర్వచనాలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరాం సంగీత, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆస సులోచన,ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల దేవేందర్,ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీపీబీఎల్ పై నియంత్రణ చర్యల వల్ల ఎలాంటి ప్రభావం లేదు

హైదరాబాద్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : పే టీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్(పీపీబీఎల్)పై నియంత్రణ చర్యల వల్ల ఎటువంటి ప్రభావం లేదని, పే టీఎం యాప్, యూపీఐ, క్యూఆర్, సౌండ్ బాక్స్, గోల్డ్, ట్రావెల్, పేమెంట్స్, మనీ, కార్డు మెషిన్స్, పేమెంట్ గేట్ వే ఇతర సేవలు అంతరాయం లేకుండా యధావిధిగా పనిచేస్తున్నాయని పే టీఎం సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ పే టీఎం ప్రెమెంట్స్ బ్యాంక్ లో తాము చేసిన పెట్టుబడిని 2024 మార్చి 31 నాడే రద్దు చేసుకున్నట్లు(రైట్-ఆఫ్) ప్రకటించినట్లు తెలిపారు. నియంత్రణ సంస్థలకు సమర్పించిన ఒక పత్రంలో(రెగ్యులేటరీ ఫైలింగ్), పే టీఎం ప్రెమెంట్స్ బ్యాంక్ స్వతంత్రంగా పనిచేస్తుందని, దాని బోర్డు లేదా నిర్వహణ వ్యవహారాల్లో పే టీఎంకు ఎటువంటి ప్రమేయం లేదని తెలిపారు. దీనివల్ల తమకు ఎటువంటి ఆర్థిక నష్టం లేదని అప్పుడే స్పష్టం చేసినట్లు తెలిపారు. పే టీఎం ప్రెమెంట్స్ బ్యాంక్ తో తమకు ఎటువంటి గణనీయమైన వ్యాపార ఒప్పందాలు లేదా ఆర్థిక సంబంధాలు లేవని తెలిపారు. తమ సేవలు ఏవీ ఆ బ్యాంకుతో ముడిపడి లేవని స్పష్టం చేశారు.

## ఉమ్మడి వరంగల్ బిఆర్ఎస్ సమీక్షా సమేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

భూపాలపల్లి జిల్లా ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 28 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు,ప్రతి గ్రామం మరియు వార్డులో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంపై అదే విదంగా రానున్న కార్పొరేషన్ ఎన్నికలపై దృష్టి సారిస్తూ హైదరాబాద్ నానక్ రామ్ గూడలో కేటీఆర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్న భూపాలపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి.

## సంఘాల పేరుతో వసూళ్లకు పాల్పడింది ఎవరో జిల్లా పాత్రికేయులకు తెలుసు
### జాయింట్ యాక్షన్ ఏర్పాటుతో వణుకు పుట్టిన నాయకులు

## నాడు తిట్ల పురాణం నేడు స్నేహ పురాణం




ములుగు ఏప్రిల్ 28;విజన్ ఆంధ్ర ప్రతినిధి.గత దశాబ్ద కాలం నుండి మొన్నటి వరకు ఒకరిపై ఒకరు తిట్ల పురాణం, ఆరోపణలు చేసుకున్న పాత్రికేయ సంఘాల నాయకులు నేడు స్నేహ పురాణం ప్రారంభించారు. జిల్లాలోని పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోకుండా వారి స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న వారిని ఎదిరించేందుకు సోమవారం జిల్లా కేంద్రంలో దాదాపు 20 మంది పాత్రికేయుల సమావేశంలో పాత్రికేయుల కోసం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ పురుడు పోసుకుంది. జాయింట్ కమిటీ ఏర్పడగానే ఒక కమిటీ సభ్యుడు తమ సంఘానికి జాయింట్ యాక్షన్ కమిటీ కి ఎలాంటి సంబంధం లేదని వెలు వెంటనే ప్రకటన చేయడం, మంగళవారం మరో మరో కమిటీ ప్రకటన చేసిన కొద్దీ సమయంలోనే కత్తులు దూసుకున్న ముగ్గురు యూనియన్ నాయకులు ఏకమై ప్రకటన చేస్తూ సంఘాల పేరుతో వసూలు చేస్తే శిక్ష తప్పదని హెచ్చరిస్తూ ప్రకటన చేయడం విడ్డూరంగా ఉంది. సంఘాల పేరుతో పలు కార్యక్రమాలు చేపట్టాలన్న ఉద్దేశంతో డబ్బులు ఎవరు వసూలు చేశారో అందరికీ తెలిసిన విషయమే. ఒక సంఘం నాయకుడు ఏకంగా జిల్లా పాత్రికేయుల పేరు చెప్పి ఒక దేవాలయం వద్ద డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? సంఘాల నాయకుల విషయాలు తెలిసినప్పటికీ తాము ఏ సంఘం జోలికి పోకుండా ఏ సంఘాన్ని విమర్శించకుండా అన్ని సంఘాలు మనయే అంటూ ముందుకు సాగుతున్న అందరి యాక్షన్ కమిటీ పై ఆరోపణలు చేయడం హెచ్చరికలు జారీ చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని జే జే ఏ సి నాయకులన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో అందుబాటులోకి పెట్రోల్, డీజిల్



ఖమ్మం, ఏప్రిల్, 28 ( విజన్ ఆంధ్ర ): గడిచిన రెండు రోజులుగా సరఫరా లేక, బంకులు మూతపడటంతో ఏర్పడ్డ పెట్రోల్, డీజిల్ కొరత ఇప్పుడు సమసిపోయింది. బిఆర్ఎస్ ఎంపీ, పెట్రోలియం, సహజ వాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు అయిన వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా జిల్లాలో 24 గంటల్లో పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వచ్చింది. ఆయిల్ సరఫరా కంపెనీలు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి ఆయిల్ ట్యాంకర్లను రిటైల్ అవుట్ లెట్ లకు తక్షణమే పంపి కొరతను నివారించాలని చేసిన సూచన మేరకు ఆయా కంపెనీలు స్పందించి సరఫరాను వేగవంతం చేశాయి. ఆ మేరకు ఖమ్మం జిల్లాకు సోమవారం 150 ఆయిల్ ట్యాంకర్ల లోడు సరఫరా కాగా, మంగళవారం మరో 100 ట్యాంకర్ల లోడు సరఫరా కానుంది. దీంతో మంగళవారం రాత్రి నుంచి జిల్లాలోని అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉండే అవకాశం ఉంది. ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేయవద్దని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.

ఎంపీ రవిచంద్ర కు పెట్రోలియం డీలర్ల కృతజ్ఞత

పెట్రోల్ డీజిల్ కొరతపై చొరవ చూపాలని తాము కోరిన వెంటనే ఆయా కంపెనీల ఉన్నతాధికారులతో మాట్లాడి కేవలం 24 గంటల్లోనే సమస్యను పరిష్కరింపజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శి కూరపాటి మంజుల కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా మెరుగుపడినందున.. అన్ని బంకులు ఎప్పటిలాగానే యధావిధిగా వినియోగదారులకు తమ సేవలందిస్తాయని పేర్కొన్నారు.

## మీ సేవ వాట్సాప్ ద్వారా అందుబాటులో SSC ఫలితాలు
### రేపు మధ్యాహ్నం 2:30 గం. నుంచి రిజల్ట్స్

పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులకు గుడ్ న్యూస్. రేపటి ఎస్సెస్సీ రిజల్ట్స్ ఇంటిదగ్గర నుంచే క్షణాల్లో పొందవచ్చు. ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా సెల్ ఫోన్ లోనే ఫలితాలు పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. తెలంగాణ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ESD) విభాగం, SSC (సెకండరీ స్కూల్ సర్టిఫికేట్) ఫలితాలు-2026ను మీ సేవ వాట్సాప్/చాట్‌బాట్ ప్లాట్‌ఫామ్‌లో అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తమ ఫలితాలను 29 ఏప్రిల్ 2026 (బుధవారం) మధ్యాహ్నం 2:30 గంటల నుండి వాట్సాప్ ద్వారా ద్వారా వెంటనే పొందవచ్చు. SSC పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఇప్పుడు అధికారిక మీ సేవ వాట్సాప్ నంబర్ 8096958096 ద్వారా సులభంగా తమ ఫలితాలను పొందవచ్చు. దీనివల్ల వెబ్‌సైట్లలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా, వేగంగా, అత్యంత సులభంగా ఫలితాలను పొందవచ్చు. ఈ సేవను తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌తో సమన్వయంతో మీ సేవ ద్వారా అందిస్తున్నారు.

WhatsApp ద్వారా SSC ఫలితాలు పొందే విధానం:

1. మీ మొబైల్‌లో 8096958096 నంబర్‌ను MeeSeva Telanganaగా సేవ్ చేసుకోండి.
2. WhatsApp ఓపెన్ చేసి Hi అని మెసేజ్ పంపండి.
3. SSC Result అని టైప్ చేయండి.
4. మెనులో Open Service ఎంపికపై క్లిక్ చేయండి.
5. మీ హాల్ టికెట్ నంబర్ నమోదు చేయండి.
6. వివరాలు సమర్పించిన వెంటనే మీ మార్కుల మెమో WhatsAppలో అందుతుంది.

SSC ఫలితాలను వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పేపర్‌లెస్, ఎలాంటి క్యూలు లేకుండా, సులభమైన సేవలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అందించడంలో ముఖ్యమైన మైలురాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల. శ్రీధర్ బాబు నాయకత్వంలో, మీ సేవ ప్రజల కోసం మరింత సౌలభ్యం, పారదర్శకతతో సేవలు అందిస్తూ విస్తరిస్తోంది.

ప్రారంభం నుండి విశేష స్పందన: 18 నవంబర్ 2025న ప్రారంభించినప్పటి నుండి మీ సేవ WhatsApp/చాట్‌బాట్ ప్లాట్‌ఫామ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. ఇది వేగంగా విస్తరించిన డిజిటల్ సేవా వేదికలలో ఒకటిగా నిలిచింది. అత్యధికంగా ఉపయోగిస్తున్న సేవలు: జనన సర్టిఫికేట్, ఆదాయ సర్టిఫికేట్, పోలీస్ చలాన్, విద్యుత్ బిల్, ఎంకంబ్రెన్స్ సర్టిఫికేట్, జజు హాల్ టికెట్ డౌన్‌లోడ్లు, ఇంటర్ బోర్డు ఫలితాలు. ఇప్పుడు SSC రిజల్ట్స్.

## ఖమ్మం మున్సిపల్ కమిషనర్ కు కోర్టు వారెంట్



ఖమ్మం, ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ): ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్యకు హైకోర్టు వారెంట్ జారీ చేసింది. ఖమ్మం నగరంలో వెంకటగిరి గేటు తొలగింపు సమయంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్బీ) నిర్మాణానికి స్థల సేక రణ. ఇళ్లు కూలగొట్టినందుకు పరిహారంగా భూసేకరణ అదికారి(ఆర్డీఓ) నిర్ణయించిన సుమారు రూ. 60 లక్షలు ప్రభుత్వం చెల్లించలేదు. పరిహారం కోసం 25 సంవత్సరాలుగా ఖమ్మం జిల్లా కోర్టు, హైకోర్టులో కేసులు దాఖలు చేసి చనిపోయిన బొగ్గారపు రామారావు, లక్ష్మణరావు వారసులు హైకోర్టులో కోర్టు ధిక్క రణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా ఖమ్మం మున్సిపల్ కమిషనర్ శుక్రవారం కోర్టుకు హాజరు కాక పోవడం, హాజరు మినహాయింపు పిటిషన్ రిజెక్ట్ కావడంతో న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. మే 1న కోర్టుకు హాజరు కావాలని ఆదేశించారు.

# క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలి

### పెట్రోల్ బంక్ లలో నిల్వలను పరిశీలించి నివేదికలను అందించండి
### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, ఏప్రిల్28(విజన్ ఆంధ్ర): ప్రజలు అపోహలకు లోను కాకుండా, సాధారణ అవసరాలకు మాత్రమే ఇంధనం( పెట్రోల్, డీజిల్ )కొనుగోలు చేయాలని, అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో తనిఖీ లు నిర్వహించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. జిల్లాలో ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వల అంశం మీద మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో మినీ కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఉన్న అన్నీ బంకుల్లో తహసీల్దార్, సివిల్ సప్లై, పోలీస్, లీగల్ మెట్రాలాజి శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ఉన్న నిల్వలని పరిశీలించాలన్నారు. పెట్రోల్, డీజిల్ ఉన్నప్పటికీ స్టాక్ లేదని బోర్డు పెట్టిన బంక్ యజమానుల మీద చర్యలు తీసుకోవాలన్నారు. పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడైనా పెట్రోల్, డీజిల్ కొరత ఉంటే1800 425 00 333 టోల్ ఫ్రీ నెంబర్ కి అలాగే రాష్ట్ర విపత్తుల హెల్ప్ లైన్ 1077 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు ముందస్తు గా క్యాన్ లలో ఎక్కువ మొత్తం లో పెట్రోల్, డీజిల్ ని తీసుకెళ్ళకుండా చూడాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, జనగాం, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో లు గోపిరామ్, వెంకన్న, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్,వ్యవసాయ,ఆరోగ్య, విద్య, వైద్య,సంక్షేమ శాఖల అధికారులు, పెట్రోల్ బంక్ డీలర్లు పాల్గొన్నారు.

## కార్మికులు అంటే బానిసలు కాదు సంపదలో భాగం



భూపాలపల్లి జిల్లా రేగొండ 28 ఏప్రిల్ విజన్ ఆంధ్ర న్యూస్: విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మే డే ను విజయవంతం చేయండి తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది కార్మికులు సంఘటిత, అసంఘటిత, ఉద్యోగ సేవారంగాలలో శ్రమజీవులుగా, చాలీ చాలని అతి తక్కువ వేతనాలు, జీతాలతో పని భద్రత లేకుండా 8 గంటల పని కన్నా అదనపు గంటలు యజమానులు చెప్పిన సమయం వరకు అదనపు శ్రమదోపిడికి గురి అవుతూ కాంట్రాక్టురంగా కార్మికులుగా కనీస వేతనాలు లేకుండా కార్మికులు మరింత పేదరికంలోకి మారి కుటుంబాల పోషణకు అప్పులు చేస్తూ జీవితాలు మరింత దుర్భరం గా మారుతున్నాయి. మే డే స్ఫూర్తితో పోరాడి చట్టబద్ధంగా కార్మికహక్కులు సాధించుకుని, కార్మికులు అంటే బానిసలు కాదని, సంపదలో భాగస్వాములని ప్రభుత్వాల పెట్టుబడి దారుల నుండి శ్రమకు తగిన ఫలితం దక్కే వరకు పోరాడదమని లిపోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్పలి మేడే స్ఫూర్తితో 8గంటల పని దినాలను సాధించుకున్నాం. 2026 మేడే స్ఫూర్తితో 4 లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం. శ్రమశక్తిని అందించే సమస్తరంగాల కార్మికులు చేసే శ్రమజీవుల రక్తం చెమటగా మారుస్తున్న కార్మికుల ఐక్యతలో బలం ఉంది. కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమం చేద్దామని ఆయన కోరారు. వి సి కె పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ ఏఐసీసీ టు జిల్లా కార్యదర్శి కన్నూరు డానియల్పా, ర్టీ జిల్లా నాయకులు బంధు కాంతి సుజాత ఆత్మారిశ్రీకాంత్ ఐసా రాష్ట్ర నాయకులు శిలపాక నరేష్ పాల్గొన్నారు.

# బాలికలు విద్యతో ముందుకు సాగాలి

### సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి : కలెక్టర్ అంకిత్





కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో పిల్లల భద్రత వారోత్సవాల సందర్భంగా మండల స్థాయి సమీక్ష సమావేశం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు విద్యపై పూర్తి దృష్టి సారించి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా క్రమశిక్షణతో ముందుకు సాగాలని తెలిపారు. వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగిస్తూ సింగింగ్, పెయింటింగ్, డ్రాయింగ్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృథా చేయకుండా కెరీర్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతి విద్యార్థికి అవసరమని అన్నారు. కిషోర బాలికల అవగాహన సదస్సులో డ్రగ్స్ దుష్ప్రభావాలు, వ్యక్తిగత భద్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై వివరించారు. ఈ దశలో బాలికలకు తగిన మార్గదర్శకత్వం, పోషకాహారం, మానసిక మద్దతు అవసరమని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ వహించాలని సూచించారు. బాల్యవివాహాల నివారణలో భాగంగా "బాల్య వివాహం బ్రతుకు ఆగం" గోడపత్రికను ఆవిష్కరించి, పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. పిల్లల భద్రత కోసం 1098 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, తహసీల్దారు వీరభద్రం, ఇతర శాఖల అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, కిషోర బాలికలు పాల్గొన్నారు

# జన గణన స్వీయ నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో ( ఏప్రిల్: 28) జన గణన ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వీయ నమోదు చేసుకున్నారు. జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ హ్ట్టూం://ఎవ.ఎవఅంబం.గ్రశీజ.అఅ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ పాండు, సెన్సెస్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి, సిపిఓ తో కలిసి కలెక్టర్ మీడియా తో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన (డిజిటల్ సెల్ఫ్ ఏనుమిరేషన్ ) విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. స్వీయ గణన ఈ నెల 26 నుండి ప్రారంభమైందని,మే 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవచ్చని సూచించారు. జన గణనకు సంబంధించిన సమాచారాన్ని 15 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇంటికి వచ్చిన సమయంలో వారికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి నెంబర్ తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి ద్వారా ఎన్యూమరేటర్ పరిశీలించి ధృవీకరిస్తారని అన్నారు. దీనివల్ల ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండే వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్న ప్రజలు కూడా జనగణనలో వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని, వీటి ఆధారంగానే ఎన్యూమరేటర్లను నియమించడం జరుగుతుందన్నారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. డిజిటల్ స్వీయ గణన గురించి ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను చైతన్య పరచాలని కలెక్టర్ కోరారు.

# దుబ్బాక మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ..

సిద్ధిపేట జిల్లా (విజన్ ఆంధ్ర ) దుబ్బాక రిపోర్టర్: సిద్ధిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలో మంగళవారం నిర్వహించిన కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. పరిపాలన అనుభవం కలిగిన కోటాలో గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి, ఆస యాదగిరి, ఎం.డి ఖలీల్, ఎం.డి నసీం చిన్న కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ దుబ్బాక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులు తమకు అవకాశం కల్పించి ప్రోత్సహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే



తమ ఎన్నికకు మద్దతు తెలిపిన కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ , మున్సిపల్ ఛైర్మన్ శ్రీరామ్ సంగీత రవీందర్ , వైస్ ఛైర్మన్ ఆస సులోచన స్వామి , కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంధన సరఫరాపై నిరంతర పర్యవేక్షణ అవసరం

## బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు : కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర): జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో ఇంధన సరఫరా, ధాన్యం కొనుగోలు, ఎస్ఐఆర్ మ్యాపింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా ఇంధన కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల నేపథ్యంలో రైతులకు అవసరమైన ఇంధనం అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. తహసీల్దారులు క్షేత్రస్థాయిలో పెట్రోల్ బంకులను తరచూ సందర్శించి స్టాక్, ఇండెంట్ వివరాలను పర్యవేక్షించాలని, లోపాలు గమనించిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెట్ విక్రయాలను అరికట్టాలని, అక్రమంగా అమ్మకాలు జరిపితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించిన కలెక్టర్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు కొనుగోలు కేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. తేమ శాతం, బరువు కొలతలు వంటి అంశాల్లో నిబంధనలు ఖచ్చితంగా అమలు చేస్తూ పారదర్శకతను పాటించాలని పేర్కొన్నారు. సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మండలాల వారీగా పురోగతిని తెలుసుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు. డేటా ఖచ్చితత్వం, సమగ్రతను నిర్ధారించేందుకు శాఖల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు. ప్రజలకు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ అంకిత్

## రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలి : అధికారులకు ఆదేశాలు

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర): టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా స్వీకరిస్తున్నారా అనే విషయంపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, సంబంధిత అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ధాన్యంలో తేమ శాతాన్ని నిర్ధారించేందుకు ఉపయోగిస్తున్న మాయిశ్చర్ కొలిచే యంత్రం పనితీరును పరిశీలించి, ఎలాంటి లోపాలు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా పరీక్షించి వెంటనే కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని, రైస్ మిల్లులకు ట్యాగింగ్ విధానం, కొనుగోలు రిజిస్టర్ల నిర్వహణపై సమగ్ర సమాచారం సేకరించారు. టోకెన్ వ్యవస్థను సమయానికి అమలు చేసి రైతులు వేచి ఉండే పరిస్థితి లేకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు




కేంద్రాల్లో పారదర్శకత, సక్రమమైన రికార్డుల నిర్వహణ ఎంతో కీలకమని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి రైతులు లాభపడేలా చూడటం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో తహసీల్దార్ వీరభద్రం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 3200 ఖాళీల భర్తీ లక్ష్యంగా మెగా జాబ్ మేళా

## జాబ్ మేళా నిర్వహణపై అధికారు లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ దినకర



ఖమ్మం, ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ): ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశమై మే 4న నిర్వహించనున్న జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, అందులో మెగా జాబ్ మేళా ఒక ముఖ్య కార్యక్రమమని పేర్కొన్నారు. జాబ్ మేళా ద్వారా మొత్తం 3200 ఖాళీలను భర్తీ చేయనున్నామని, సుమారు మూడు రెట్లు అంటే 10 వేల మంది యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించి, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరైన వేదికను ఎంపిక చేయాలని ఆదేశించారు. యువతను పెద్ద ఎత్తున సమీకరించేలా ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ చానెల్స్, పత్రికలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. మెగా జాబ్ మేళాలో 80కి పైగా కంపెనీలు పాల్గొననున్నందున, వేదిక ఎంపికకు ముందు పోలీసు శాఖతో సమన్వయం చేయాలని, ప్రతి జిల్లాఅధికారి తనకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేదిక విశాలంగా ఉండి, వేచి ఉండే ప్రదేశం, కూర్చునే సదుపాయాలు, కంపెనీల స్టాల్స్ ఏర్పాటు చేసుకునే స్థలం ఉండాలని, ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా ఉండాలని తెలిపారు. తాగునీరు, ఈవెంట్ కోఆర్డినేటర్లు, దిశా నిర్దేశక బోర్డులు, సైన్ బోర్డులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెగా జాబ్ మేళా వేదికలో హై స్పీడ్ ఇంటర్నెట్, సాంకేతిక సిబ్బంది, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు వంటి ఐటీ మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, సరిపడా పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, పట్టణంలో వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని,ను= కోడ్ ద్వారా కంపెనీల వివరాలు, ఖాళీల సంఖ్య, అర్హతలు వంటి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలని తెలిపారు. 80కి పైగా కంపెనీలు ఉదయం సమయానికే వేదికకు చేరుకునేలా చూడాలని, వారికి నగరంలో వసతి వంటి సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూలి మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని సూచించారు. అభ్యర్థుల నమోదు, ఇంటర్వ్యూ ల నిర్వహణ, కంపెనీల సమన్వయం, యువత సమీకరణ వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళిక తో వ్యవహరించాలని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

# సహారా కాతదారులకు త్వరగా పేమెంట్ చేయాలని ఎస్పీ కి వినతిపత్రం అందజేత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర): జిల్లా ఎస్పి గారికి వినతి పత్రం సమర్పించిన సహారా ఇండియా మేనేజర్లు మరియు ఫీల్డ్ కార్యకర్తలు. సహారా ఇండియా పరివార్ లో గత 15 నుండి 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మాకు ప్రస్తుత పరిస్థితుల్లో గౌరవ ఖాతాదారుల నుండి తీవ్రమైన ఒత్తిడి వస్తున్నది. 1978 లో ప్రారంభమైన సహారా అప్పటి నుండి కరోనా వరకు పేమెంట్ సమయానికే చేశారు.కానీ కరోనా సమయం తర్వాత నుండి ఖాతాదారుల పేమెంట్ చాలా ఆలస్యం కావడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం మరియు సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని 2023 మార్చి వరకు మెచ్యూరిటీ పూర్తి అయిన ఖాతాలకు సి ఆర్ సి ఎస్ ద్వారా పేమెంట్ చేస్తున్నారు.10,000 మరియు 20,000 చేశారు.ప్రస్తుతం 50,000 వరకు పేమెంట్ చేస్తున్నారు. 5,00,000 వరకు ఉన్న వారికి అందరికీ కూడా 50,000 వరకు పేమెంట్ చేస్తున్నారు సిఆర్ సిఎస్ ద్వారా. కానీ ఇలా విడతల వారిగా కాకుండా 10,00,000 వరకు ఉన్న వారికి అందరికీ ఒకే విడతగా అసలు మొత్తం ఒకే సారి పేమెంట్ చేయాలని కోరుతున్నాము. అలాగే 2023 ఏప్రిల్ నుండి మెచ్యూరిటీ పూర్తి అయిన ఖాతాదారులకు అందరికి కూడా సిఆర్ సిఎస్ కు అప్లై చేసుకోవడానికి సమయం తొందరగా ఇవ్వాలని సుప్రీంకోర్టును, కేంద్ర ప్రభుత్వాన్ని, సహారా ఇండియా పరివార్ యాజమాన్యాన్ని కోరుతున్నాము. కంపెనీ ఆస్తులు అమ్మి అందరి పేమెంట్ పూర్తిగా చేయాలనీ ఈ సందర్భంగా మేము మనవి చేస్తున్నాము.తొందరగా గౌరవ ఖాతాదారుల అందరి పేమెంట్ పూర్తిగా చేసి ఆదుకోవాలని కోరుతున్నాము.సహారాలోని 12



లక్షల ఉద్యోగులు రోడ్డున పడ్డారన్నారు, 14 కోట్ల ఖాతాదారుల సొమ్ము సహారా కంపెనీలో చిక్కుకొని ఆలస్యం కావడంచేత ఖాతాదారులు అయోమయానికి గురవుతున్నారన్నారు. ఖాతాదారుల సొమ్ము సహారా లో ఉన్నదని, పిల్లల పెళ్ళిళ్ళకోసం,ఇంటి నిర్మాణం కోసం,పిల్లల చదువుకోసం దాచి పెట్టిన సొమ్ము సమయానికి రాక కాలం చేసిన వారు చాలా మంది ఉన్నారన్నారు.ఇకనైనా కేంద్ర ప్రభుత్వం, మరియు సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని ఈ సమస్యను తొందరగా పరిష్కరించి ఖాతాదారులందరికీ వడ్డీతో సహా డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమములో మేనేజర్లు తోట రాజయ్య,జాలిగపు సదానందం, కారుకూరి చంద్రమౌళి, సబ్బాని శ్రీనివాస్,బోనగిరి సమ్మయ్య, ఫీల్డ్ కార్యకర్తలు తోట స్వామి,సామల చంద్రమూర్తి,మాయ సమ్మయ్య,రామారావు,సాజిద్,లింగమల్ల దుర్గయ్య,గావిడి రాజయ్య,నగేష్,సందీప్ తది తరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ తో కలిగే దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**
**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వివిధ శాఖల అధికారులతో సమీక్ష**

రాజన్న సిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్ర): జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగంతో దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రచారంలాంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులను




ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభించామని, డ్రగ్స్ బాధితులకు చికిత్స, కౌన్సెలింగ్ పూర్తి స్థాయిలో అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తు న్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నామన్నారు. వివిధ షాపులలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష పేర్కొన్నారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసులలో సమగ్ర విచారణ చెప్పట్టి నిందుతులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి

**ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని దొంగతనం కేసులు చేధించాలి**
**ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల రక్షణ,డ్రగ్స్ అడ్డుకట్టపై విస్తృతంగా అవగాహన కల్పించాలి**
**జిల్లా ఎస్పి మహేష్ బి.గితే**

రాజన్న సిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్ర): జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వారీగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు, వారెంట్ల అమలు, పోలీస్ సిబ్బంది పనితీరును ఎస్పీ గారు సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎస్పీ గారు వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నమోదైన ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని,పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలన్నారు. ప్రాసిక్యూషన్లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను తప్పించుకుని తిరుగుతున్న నిందితులపై పకడ్బందీగా అమలు చేయాలన లన్నారు. దొంగతనాల నివారణ,కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని కేసులు చేదించి రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల



ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తు ప్రజలను, వ్యాపారస్థులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల రక్షణ మరియు డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలు, అలాగే పిల్లల రక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, పెట్రోలింగ్ చేసే సమయాల్లో ఆకస్మికంగా రౌడి , హిస్టరీ షీట్స్ కలిగి ఉన్న వారిని తనిఖీ చేయాలని ఆదేశించారు. గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణయే లక్ష్యంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలనిమద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదలకు కరణం అయ్యే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# హాజ్ యాత్ర విజయవంతం కావాలి..



సూర్యాపేట ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర): సూర్యాపేట:హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని సురక్షితంగా తిరిగి రావాలని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి ఆకాంక్షించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్టార్ట్ బ్లాంకెట్ హాల్లో హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు హజ్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాత్రలు మనసుకు ప్రశాంతతను, ఆధ్యాత్మిక శక్తిని అందిస్తాయని ఆమె పేర్కొన్నారు. హజ్ యాత్రలో పాల్గొనే భక్తులు నియమ నిష్ఠలతో, భక్తి శ్రద్ధలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని, పరస్పర సహకారంతో యాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా, యాత్రికులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ప్రభుత్వం సూచించిన భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. హజ్ యాత్ర ప్రతి భక్తుడికి మంచి అనుభవాన్ని, ఆధ్యాత్మిక తృప్తిని అందించాలని ఆకాంక్షిస్తూ, సుఖసంతోషాలతో తిరిగి రావాలని కోరుతూ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్స్ జహీర్, గుణగంటి హేమా సతీష్, తహేర్, హాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు హాఫీజ్ ఖలీల్ సాబ్, సెక్రటరీ అబు బకర్ సిద్ధిక్, మౌలానా సాబ్, జిల్లా హాజ్ కమిటీ సభ్యులు ఇమ్రాన్, ఎండి మజహర్, తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదన్ ఆకస్మిక మృతికి నున్నా సంతాపం



ఖమ్మం, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర ): సీనియర్ జర్నలిస్టు, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పీఆర్వో మారోజు మధుసూదన్ ఆకస్మిక మృతిపట్ల సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా మధు పనిచేసినప్పుడు ప్రజాసమస్యలను వెలికి తీయటంలో, వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ప్రముఖ పాత్ర పోషించారని నున్నా గుర్తు చేశారు. మధుసూదన్ మృతితో ఒక నిబద్ధత కలిగిన పాత్రికేయుని కోల్పోయామని తెలిపారు. జర్నలిజం రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంది. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించింది. మధుసూదనరావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతిని నున్నా నాగేశ్వర్ రావు తన ప్రకటనలో తెలియజేశారు.

# అంబేద్కర్ విగ్రహం నుండి 2 ఇన్ క్లయిన్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేగ వంతం చేయాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డు విస్త రణ పనులకు బ్రేక్ పడింది



రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ కు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 10 కోట్లు మంజూరు చేసి పనులను ప్రారంభించింది. ప్రభుత్వం మారగానే అవి ఆగిపోయాయి. కాంగ్రెస్ సర్కారు కాంట్రాక్టర్లను సైతం మార్చినా 2 సంవత్సరాలు గా పను లకు అతీగతీ లేదు. అలాగే పట్టణంలో మూడు జంక్షన్ల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు ఇచ్చినా పనులు ప్రారంభం కాలేదు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తి జనం సతమతమవుతున్నా అధికా రుల్లో చలనం లేదు. వెంటనే పనులు పూర్తి చేసి తమ ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ సెంటర్ నుంచి ఓపెన్కాస్టు జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయించారు. అప్పటికే జంగేడు మీదు గా సెగ్గంపల్లి, కాశీంపల్లి వరకు రోడ్డు విస్త రణ, సెంట్రల్ లైటింగ్ పూర్తి చేశారు. అనంతరం చేపట్టిన అంబేద్కర్ సెంటర్ నుంచి రామాలయం మీదుగా ఓసీ జంక్ష న్ వరకు పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం మారడంతో నిలిచిపోయాయి. సుమారు 1700 మీటర్ల పొడవుతో రూ.10 కోట్ల తో చేపట్టిన పనులకు అధికారులు బ్రేక్ వేశారు. పాత కాంట్రాక్టర్లను తప్పించి కొత్తవారికి అప్పగించారు. అయినా రెండు సంబంత్సరాలుగా మోక్షం లభించలేదు. అయితే జనం నుంచి వస్తున్న ఒత్తి డి మేరకు అధి కారులు ఇప్పుడిప్పుడే డ్రై నేజీ పనులు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్న సెంటర్లను గుర్తించిన గత ప్రభుత్వం అంబేద్కర్, జయశంకర్,రాజీవ్ జంక్షన్ విస్తరణ పనులకు టెండర్ ప్రక్రియ లో ఉంది.అంబేద్కర్ నుండి 2 ఇన్ క్లయిన్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పాలిసెట్ పరీక్షకు విద్యార్థులు సిద్ధంకండి - జిల్లా కన్వినర్ మదన్ మోహన్



నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 28, పాలీసెట్-2026 పరీక్షకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లావ్యాప్తంగా మొత్తం 2,912 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పాలీసెట్ జిల్లా కన్వీనర్ మదన్ మోహన్ తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా పాలిటెక్నిక్ కోర్సులపై విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. టెక్నికల్ విద్య ద్వారా తక్కువ కాలంలోనే ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉండటంతో ఈ కోర్సులకు ఆదరణ పెరుగుతోందని వివరించారు. పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మెరుగైన మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కోచింగ్‌లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన అందిస్తూ, పరీక్ష నమూనా, ముఖ్య ప్రశ్నలు, సమయ నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.అదనంగా, విద్యార్థుల సౌకర్యార్థం జిల్లాలో మొత్తం 9 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాలను జీపీఎస్ మ్యాపింగ్ ద్వారా సులభంగా గుర్తించి చేసుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి, తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ పరీక్షకు సిద్ధమైతే మంచి ర్యాంకులు సాధించగలరని పాలిసెట్ జిల్లా కన్వినర్ మదన్ మోహన్ సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం మంచి విషయమని పేర్కొన్నారు. మే 13న నిర్వహించనున్న పాలీసెట్-2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

# అర్హులకు రెండు పడక గదుల ఇండ్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్ర ): అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు

## కృత్రిమ కొరత సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా
## ప్రజలు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి
## ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర): పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. కొందరు అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశంతో కృత్రిమ కొరతను సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమాలపై ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో లేదా ఇతర ప్రదేశాల్లో ఇంధనం ఉన్నప్పటికీ "లేదు" అని చెప్పడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలు గమనించినట్లయితే వెంటనే పౌరసరఫరాల శాఖ లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలు వదంతులను నమ్మి ఇళ్లలో పెట్రోల్, డీజిల్ నిల్వలు చేసుకోవద్దని, అవసరమైన మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని ఎస్పీ కోరారు. ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంయమనం పాటించాలని ఎస్పీ రోహిత్ రాజు విజ్ఞప్తి చేశారు

# నాట్య శిరోమణి అవార్డు-26కు పలువురి ఎంపిక

## -నేడు అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా అందజేత



హైదరాబాద్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : ఈనెల 29న అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా 'నాట్య శిరోమణి అవార్డు-2026'కు రాష్ట్రం నుంచి ముగ్గురిని ఎంపిక చేసినట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. గత ఎన్నో ఏళ్లుగా కూచిపూడి, కథక్, భరత నాట్యంలో ప్రదర్శనలను చేసి ఎన్నో పురస్కారాలు పొందిన డా.దివ్య ఎంబిబిఎస్ పూర్తి చేసి కథక్ లో డిప్లమా చేసిందని తెలిపారు. గత 20 ఏళ్లుగా కథక్ నాట్య గురువుగా, ఏకత్వం స్కూల్ ఆఫ్ కథక్ డైరెక్టర్ గా సుల్తాన్ బజార్ లో సేవలందిస్తున్నారని చెప్పరు. రామ్ కోటిలోని శ్రీ త్యాగరాయ ప్రభుత్వ డాన్స్ అండ్ మ్యూజిక్ కళాశాలలో భరతనాట్యం ఫ్యాకల్టీ లెక్చరర్ గా గత 40 ఏళ్ళు భరత నాట్యంలో అపారమైన సేవలందిస్తున్న డా.పంతుల ఇందిరా హేమ, కూచిపూడి నృత్యంలో జ్యోతి రెడ్డి గత ఎన్నో ఏళ్లుగా ఎన్నో అవార్డు పొంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఫౌండర్ అండ్ డైరెక్టర్ కూచిపూడి కళాక్షేత్రం స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ స్థాపించి ఎంతో మంది విద్యార్థినిలకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాష, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ గా డా.ఏనుగు నరసింహారెడ్డి హాజరై అవార్డులు అందజేస్తారని తెలిపారు.

# యువతకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత పెంచుతాం: భవ్య..



సూర్యాపేట ఏప్రిల్ 28:(విజన్ ఆంధ్ర): భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ పదవుల్లో యువతకు మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామని తెలంగాణ యూత్ స్టేట్ ఇంచార్జ్ భవ్య పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు పార్టీ బలోపేతానికి యువత కీలక శక్తిగా నిలుస్తుందని తెలిపారు.యువతకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని, ఈ అంశాన్ని ఉన్నత స్థాయి నాయకత్వం ముందు ప్రస్తావిస్తామని స్పష్టం చేశారు.యువతలో ఉన్న ఉత్సాహం, ఆలోచనా శక్తి, నాయకత్వ లక్షణాలు పార్టీని మరింత బలోపేతం చేస్తాయని భవ్య పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అభినందించారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి, వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే ప్రతి యువకుడికి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధిష్టానానికి సూచిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేట్ అభినయ్ మాట్లాడుతూ, యువతకు అవకాశాలు కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సహకారాలు యూత్ కాంగ్రెస్ ఉంటాయని అన్నారు.రాబోయే ఎన్నికల్లో యువ శక్తిని సమన్వయం చేసి పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పొన్నం తరుణ్, జిల్లా ఇన్చార్జీలు సురేష్, రమ్యకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య, కుక్కడప్పు మహేష్, జావిద్ బేగ్, బొడ్డు సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతపై షీ టీమ్ అవగాహన కార్యక్రమం

**డయల్ 112, టి సేఫ్ యాప్ వినియోగంపై విద్యార్థినులకు మార్గదర్శనం**
**నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**
**షీ టీమ్ ఎస్ఐ రమాదేవి సూచనలు**






కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర): కొత్తగూడెం, ఏప్రిల్ 28: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించేందుకు షీ టీమ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. స్థానిక లైబ్రరీలో మరియు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలపై జరిగే నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్ఐ రమాదేవి మాట్లాడుతూ, సమాజంలో జరిగే నేరాలపై అవగాహన కలిగి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. డయల్ 112 ద్వారా పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలతో పాటు మహిళలు, పిల్లలకు సంబంధించిన అత్యవసర సహాయం పొందవచ్చని వివరించారు. టి సేఫ్ యాప్ ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చని, ఈ యాప్ ద్వారా పోలీస్‌లు ప్రయాణాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎలాంటి ఇబ్బంది ఎదురైనప్పటికీ షీ టీమ్‌ను నిర్భయంగా సంప్రదించాలని, 8712682121 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ లక్ష్మణ్, నర్సింగ్ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు, షీ టీమ్ కానిస్టేబుల్ రాంబాబు పాల్గొన్నారు.

# ధైర్యంగా ఉండండి.. మీ జీవితం అమూల్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



ఖమ్మం ఎయిర్టెల్ 28 (విజన్ ఆంధ్ర ): పరీక్షా ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి . ఆందోళనకు తావు ఇవ్వవద్దు. ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి – జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. డి. రామారావు పదవ తరగతి పరీక్షల ఫలితాలు విడుదల కానున్న నేపథ్యంలో, ఖమ్మం జిల్లా విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ముఖ్యంగా తెలియజేయునది ఏమనగా ఫలితాల కారణంగా ఎటువంటి ఆందోళన, నిరాశ, లేదా తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దు. విద్యార్థులకు ముఖ్య సూచనలు: పరీక్షా ఫలితాలు మీ జీవితాన్ని నిర్ణయించవు. ఫలితాలు కేవలం ఒక అంకె మాత్రమే; అవి మీ మొత్తం ప్రతిభను తెలియజేయవు. ఆశించిన ఫలితం రాకపోతే అది ఓటమి కాదు, ఒక పాఠం మాత్రమే. జీవితంలో విజయానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి; ఒక పరీక్ష మాత్రమే అంతిమం కాదు. మీలో ఉన్న నైపుణ్యాలు, పట్టుదల, కృషి మీ భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి. ఒత్తిడిగా అనిపించినప్పుడు ఒంటరిగా ఉండకుండా, తల్లిదండ్రులు లేదా స్నేహితులతో మాట్లాడండి. మీ ఆరోగ్యం అత్యంత విలువైనది; దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకండి. తల్లిదండ్రులకు ముఖ్య సూచనలు: పిల్లలపై అనవసర ఒత్తిడి చేయవద్దు; ప్రేమతో, సహనంతో మాట్లాడండి. ఫలితాల ఆధారంగా పిల్లలను మందలించడం లేదా ఇతరులతో పోల్చడం చేయవద్దు. పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకొని, వారికి ధైర్యం చెప్పండి. ఒకవేళ ఫలితాలు అనుకూలంగా రాకపోతే, అది జీవితాంతం ప్రభావం చూపదని వారికి వివరించండి. పిల్లలు నిరాశలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే వారితో మాట్లాడి, అవసరమైతే నిపుణుల సహాయం పొందండి. పిల్లలకు భవిష్యత్తులో ఉన్న ఇతర అవకాశాల గురించి అవగాహన కల్పించండి. అత్యవసర సహాయం తప్పనిసరిగా వినియోగించండి.తీవ్రమైన ఆందోళన, నిరాశ, లేదా మనోవేదన అనిపించినప్పుడు వెంటనే టెలి మానస్ సహాయవాణి 14416 కు కాల్ చేయండి. ఈ సేవ ద్వారా నిపుణులైన మానసిక వైద్యులు ఉచితంగా సలహాలు అందిస్తారు. చివరి సందేశం: మీ పట్టుదల, కష్టం, ఆత్మవిశ్వాసం మాత్రమే మీ విజయాన్ని నిర్మిస్తాయి.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా జనగణనను స్వీయ నమోదు చేసుకున్న భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 28 : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా జనగణనను స్వీయ నమోదు చేసుకున్న భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా జనగణన స్వీయ గణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం శాసన సభ్యులు క్యాంపు కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు స్వీయ గనణలో తమ వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని అన్నారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ కొరకు https://se.census.gov.in లింక్ ఓపెన్ చేసి మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఓటిపి నమోదు చేసి జిల్లా, పట్టణం, గ్రామం, పిన్ కోడ్ నమోదు చేయాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా స్వీయ గననలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లలో మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరుగుతుందని తదుపరి మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని, ఎన్యూమ రేటర్లుకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన సమయంలో వచ్చిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపర చుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజలు అందరూ జనగణన కార్యక్రమంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఓ జవహర్, డిప్యూటీ ఎస్ఓ సతీష్ పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ అంకిత్




కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర): జిల్లాలో మే 3న జరగనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి లోపాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె ఈ సూచనలు చేశారు. జిల్లాలో మొత్తం 1078 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానుండగా, సింగరేణి ఉమెన్స్ కళాశాల, శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తారని, బయోమెట్రిక్ హాజరు, భద్రతా తనిఖీల దృష్ట్యా ముందుగానే చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, గుర్తింపు కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, నగలు, వాచీలు వంటి వస్తువులు అనుమతించబడవని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163(బి) అమలు చేయాలని, పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు ప్రశ్నాపత్రాల రవాణా, జవాబు పత్రాల భద్రత కోసం కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా రోజున విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుద్ధ్యం, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్న కలెక్టర్, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు, పోలీస్ అధికారులు, విద్య, రవాణా, వైద్య శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో రాష్ట్ర స్థాయి సెలెక్షన్స్

**- 101 మందికి అవకాశం**
**7 క్రీడా విభాగాల్లో ప్రతిభా పరీక్షలు,**





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 28, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడ్చల్మల్కాజిగిరి జిల్లా హకీంపేట్‌లోని తెలంగాణ గవర్నమెంట్ స్పోర్ట్స్ స్కూల్‌లో 202627 విద్యా సంవత్సరానికి రాష్ట్ర స్థాయి క్రీడా సెలెక్షన్స్ మంగళవారం విజయవంతంగా పూర్తయ్యాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున హాజరైన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్ విభాగాల్లో ట్రయల్స్ నిర్వహించారు. అండర్ 14, అండర్ 17 కేటగిరీల్లో జరిగిన ఈ ఎంపికల్లో మొత్తం 101 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో బాలికలు 47 మంది, బాలురు 54 మంది ఉన్నారు.కామారెడ్డి నుంచి 3 బాలికలు, 3 బాలురు; సిద్దిపేట నుంచి 9 బాలికలు, 10 బాలురు; నిజామాబాద్ నుంచి 2 బాలికలు, 6 బాలురు; కరీంనగర్ నుంచి 10 బాలికలు, 9 బాలురు; మెదక్ నుంచి 9 బాలికలు, 6 బాలురు; జగిత్యాల నుంచి 10 బాలికలు, 10 బాలురు; రాజన్న సిరిసిల్ల నుంచి 8 బాలికలు, 9 బాలురు ఎంపికయ్యారు.ఎంపికల సందర్భంగా ఫిట్‌నెస్ టెస్టులు, మెడికల్ పరీక్షలు, స్పోర్ట్స్ నైపుణ్య పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఎంపికైన వారికి స్పోర్ట్స్ స్కూల్‌లో ఉచిత వసతి, భోజనం, శిక్షణతో పాటు స్టైపెండ్, క్రీడా సామగ్రి అందించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న 99 సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించిన మంత్రి సీతక్క




కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 28 (విజన్ఆంధ్ర) : కలెక్టరేట్ సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క డి. అనసూయ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.జిల్లాలో తాగునీటి సరఫరా, సాగునీటి పరిస్థితి, సివిల్ సప్లై, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎండాకాలంలో వడదెబ్బల నివారణ చర్యలు, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న 99 సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని, గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సాగునీటి అవసరాలను సమయానికి తీర్చాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేసి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో నిలుస్తుందని పేర్కొన్నారు. సివిల్ సప్లై వ్యవస్థలో లోపాలు లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండాకాలంలో వడదెబ్బల నివారణకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయంతో జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తాగునీటి, సాగునీటి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం స్పందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి లో ఎండ తీవ్రతను అధిగమించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, గ్రామ పంచాయతీ, వివిధ శాఖల్లో, కార్యాలయాల్లో మంచి నీటి వసతి కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయడం జరుగుతున్నదని తెలిపారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ ఛేసిన మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 28(విజన్ఆంధ్ర) : తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో విద్యార్థులు, దివ్యాంగుల కోసం సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మంత్రి సీతక్క పాల్గొని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన 64 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు పలు సహాయక ఉపకరణాలను అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని తెలిపారు. దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధిగా జీవించేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.విద్యార్థులకు దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ సలహాదారులు, ఎంపీ జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో వెనుకబడకుండా ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు, ట్రైసైకిళ్లు వారికి ఉపాధి అవకాశాలు మ,స్వయం ఆధారిత జీవనానికి తోడ్పడతాయని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు.ది వ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత రామచంద్రన్, ఉమెన్స్ వెల్ఫేర్ స్టేట్ సెక్రెటరీ , ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికార యంత్రాంగాలలో పారదర్శకత

**- సమాచార హక్కు చట్టం పౌరుడి చేతిలో వజ్రాయుధం.**
**- రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ డా.జి. చంద్రశేఖర్ రెడ్డి.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ అధికార యంత్రంగాలలో పారదర్శకత, బాధ్యతను కలిగి ఉండేందుకు సమాచార హక్కు చట్టం పౌరుడి చేతిలో వజ్రాయుధం లా పనిచేస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులు,అధికార యంత్రాంగాలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ప్రజాస్వామ్య దేశంలో సమాచారం ఉంటేనే ప్రజలకు ఉపయోగమని, అయితే అలాంటి సమాచారాన్ని అందించే బాధ్యత పబ్లిక్ అథారిటీలపై ఉందని అన్నారు. ప్రతి పబ్లిక్ అథారిటీ పారదర్శకంగా,బాధ్యతగా సేవలు అందించేందుకు సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఇందుకుగాను ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజాసేవకులం అన్న విషయాన్ని మరువరాదని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సమాచార హక్కు చట్టంలోని చాప్టర్లు,సెక్షన్లు, ఉపవిభాగాలు తదిత అంశాలపై ఆయా సెక్షన్ల వారిగా కూలంకషంగా వివరించారు. సమాచార చట్టం ప్రకారం సమాచారాన్ని కోరే హక్కు పౌరునికి ఉండడంతో పాటు, రికార్డులను,క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేసే అధికారం కూడా ఉందనితెలిపారు.అధికార యంత్రాంగాలు పౌరులు కోరినప్పుడే సమాచారం ఇవ్వడం కాకుండా సమాచార హక్కు చట్టం,సెక్షన్ 4(1)బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చే లా అధికార యంత్రంగాలు తయారు కావాలని,ముఖ్యంగా పబ్లిక్ అథారిటీ బాధ్యతలు, విధులు,నిర్వర్తించే పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు 4(1) బి రిజిస్టర్ లను అప్డేట్ చేసుకోవాలని,వీటన్నిటిని ప్రజలకు తెలిసే విధంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. పౌరులు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత అధికార యంత్రాంగాలపై ఉందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం కింద1,20,000 దరఖాస్తులు వస్తే లక్ష మందికి సమాచారం ఇచ్చిన ఘనత రాష్ట్రానిదన్నారు.15000 నుండి 20వేల వరకు అప్పీల్స్ రాష్ట్ర సమాచార కమిషన్ కు వస్తున్నాయని తెలిపారు. గడచిన పది నెలల్లో 15 వేల కేసులను రాష్ట్ర సమాచార కమిషన్ పరిష్కరించినట్లు ఆయన వెల్లడించారు. కావాలని సమాచారం ఇవ్వని15 మంది పౌర సమాచార అధికారులపై చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు18 జిల్లాలను రాష్ట్ర సమాచార కమిషన్ పర్యటించిందని,4,5 సంవత్సరాలకు పాత కేసులు అన్నింటిని పరిష్కరించడం జరిగిందని,ప్రస్తుతం కమిషన్ వద్ద10 వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయని,మే15 నాటికి రెవెన్యూ,మున్సిపల్ తప్ప తక్కిన అన్ని కేసులు పరిష్కరిస్తామని చెప్పారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరుకున్న సమాచారాన్ని పొందే అవకాశం ఉన్నందున పిఐవోలు,అధికార యంత్రంగాలు ప్రజల పక్షాన ఆలోచించి అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మూడవ పార్టీ ఇన్ఫర్మేషన్,వ్యక్తులు అడిగే సమాచారం ఇవ్వవలసిన సమాచారం,ఇవ్వకూడని సమాచారం,తదితర వివరాలను తెలియజేశారు.రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు భారతదేశంలో అమలు చేస్తున్న వివరాలు తెలియజేస్తూ అధికార యంత్రంగాలు,పిఐఓలు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని అన్నారు.ప్రపంచంలో సమాచార హక్కు చట్టం అమల్లో భారతదేశం నాలుగో స్థానంలో ఉందని ఆయన వెల్లడించారు.1766 లో స్వీడన్ దేశంలో సమాచార హక్కు చట్టం కమిషన్ అమలు చేయడం ప్రారంభమైందని,2005 సంవత్సరంలో భారత దేశంలో ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు.మరో సమాచార కమిషనర్ భోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు,ఉద్దేశాలు,41బి కింద ఇచ్చే సమాచారం తెలియజేస్తూ ఎప్పటికప్పుడు 4 (1) (బి) రిజిస్టర్ వివరాలను అప్డేట్ చేయాల్సిన బాధ్యత అధికార యంత్రంగాల పై ఉందని, 60 నుంచి 70శాతం అప్పీల్స్ ఫోర్ వన్ బి పైనే వస్తున్నాయని,మరింత సమర్థవంతంగా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యతను ఆయన తెలిపారు.మరొక కమిషనర్ పీవీ.శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలోని6(3) కింద దరఖాస్తును బాగా పరిశీలించి,చదివి ఇతర పిఐఓలకు పంపించాలని,మొదటి అథారిటీ సరైన విధంగా చర్య తీసుకుంటే రెండవ అప్పులెట్ అథారిటీకి ఎలాంటి అప్పీల్స్ రావని,అలాగే రికార్డులు సరిగా నిర్వహించాలని సూచించారు. చివరగా రాష్ట్ర సమాచార కమిషనర్ మోషిన్ పర్వీన్ మాట్లాడుతూ రాష్ట్ర సమాచార కమిషన్ ద్వారా వచ్చే నోటీసులు,వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫోర్ వన్ బి రిజిస్టర్,దరఖాస్తుల రిజిస్టర్,ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ తదితర అంశాలను వివరించారు.సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులో భాగంగా జిల్లాలో ఎప్పటికప్పుడు దరఖాస్తులను జిల్లా, మండల అధికారులతో సమీక్షించడం జరుగుతున్నదని, అదేవిధంగా అప్పీల్లను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్ట్ జె. శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,డిఎఫ్ఓ రాజశేఖర్,ఆర్ డి ఓ లు,జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు ఉన్నారు.

# యుద్ధంతో ప్రపంచానికి ముప్పు

**- చమురు ఆధిపత్యం కోసం ట్రంప్ ఆరాటం**
**- మోడీ విశ్వగురు కాదు..విశ్వ బానిస**
**- సిపిఐ(ఎం)పొలిట్ బ్యూరో సభ్యుడు: బివి.రాఘవులు**
**- యుద్ధ విమోచన కోసం అందరు ఆలోచించాలి**




నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) : యుద్ధంతో ప్రపంచ మానవాళికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ముప్పు ఉందని సిపిఐ(ఎం)పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పేర్కొన్నారు.మంగళవారంనల్లగొండ నగరంలోని స్టే ఇన్ హోటల్ లో "ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం ప్రపంచ శాంతి కి విఘాతం"అనే అంశంపై టిఎస్ యుటిఎఫ్,సిఐటియు,పీపుల్స్ ప్రోగ్రెస్ ఫోరం నలగొండ ఆధ్వర్యంలో పీపుల్స్ పోగ్రెస్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు.సెమినార్ ను రాఘవులు ప్రారంభించి మాట్లాడుతూ ఇజ్రాయిల్ అమెరికా ఇరాన్ పై ఆక్రమిత యుద్ధం మొదలుపెట్టి 61 రోజులు గడుస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంపు ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తూ,ప్రపంచ దేశాలపై ఆధిపత్య పెత్తనం సాగించాలని ఆకాంక్షతో వెనిజులా అధ్యక్షుని అరెస్టు చేసి నిర్బంధించారని చెప్పారు.ఇరాన్ వెనిజులా,దేశాలలో ఉన్న చమరు నిలువలను ఆధీనంలోకి తెచ్చుకోవాలని ఆరాటంతో యుద్ధం ప్రారంభించారని అన్నారు.ఇరాన్ దేశంలో అను ఆయుధాలు,బాంబులు నిలువలు ఉన్నాయని సాకుతో యుద్ధం ప్రారంభించిన ట్రంప్ పది రోజుల్లో యుద్ధం ముగుస్తుంది,ఇరాన్ తమ ఆధీనంలోకి వస్తుందని ట్రంప్ కలలుగన్నారని రాతియుగానికి ఇరాన్ ను నెట్టివేస్తామని మొదట్లో ప్రకటించారని,అలా కాకుండా ఇజ్రాయిల్ అమెరికా దాడులకు ఇరాన్ ప్రతిఘటించి ప్రాణాలైనా అర్పిస్తాం.అమెరికాకు లొంగిపోమని సాహసోపేతంగా యుద్ధం చేసిందన్నారు.ట్రంపు చేస్తున్న యుద్ధంతో ఆదేశ ప్రజలకు కూడా లాభం చేకూరదని ఆదేశ ప్రజలు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు.యుద్ధం వల్ల అమెరికా సైతం ఆర్థికంగా నష్టపోతుందని యుద్ధం ఆపాలని ఆదేశ ప్రజలు కోరుతున్నప్పటికీ ఆ దేశంలో ఉన్న కార్పొరేట్ పెట్టుబడిదారుల కోసం యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.ట్రంపు చేస్తున్న యుద్ధంతో ఆ దేశ ప్రజలతో పాటు ప్రపంచం మొత్తం వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు.

### మోడీ విశ్వగురు కాదు..విశ్వ బానిస..

భారతదేశ ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ అమెరికా చెప్పుచేతల్లో కీలుబొమ్మలాగా వ్యవహరిస్తూ ట్రంపు ఆదేశాలను పాటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గత మూడు వేల సంవత్సరాల నుంచి స్నేహ స బంధాలు ఉన్న ఇరాన్ తో పరస్పర వ్యాపార ఒప్పందాలను విరమించుకోవాలని ట్రంప్ సూచించిన వద్దనే వ్యాపారం కొనసాగించాలని చెప్పడంతో అమెరికా ఆదేశాలను పాటించి విశ్వ గురువుగా చెప్పుకునే మోడీ..విశ్వ బానిసగా మారిపోయారని అభివర్ణించారు.ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయని అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడిందని,రాబోయే కాలంలో ఎరువుల కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

### యుద్ధ విమోచన కోసం అందరు ఆలోచించాలి..

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తున్న ట్రంప్ విధానాలతో ఆర్థిక పరిస్థితుల తారుమారు అవుతున్నాయని పేర్కొన్నారు.యుద్ధాల వల్ల ప్రపంచవ్యాప్తంగా నష్టం జరుగుతుందని మొదటి,రెండవ ప్రపంచ యుద్ధ ప్రభావం నేటికీ ఉందని దానికి ప్రత్యక్ష సాక్ష్యంగా హిరోషిమా నాగసాకి పట్టణాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.యుద్ధ ప్రభావంతో భారతదేశంలో సైతం సకాలంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ఎరువులు దొరకక ధరలు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఒక్కరూ యద్ధ విమోచన కోసంఆలోచన చేయాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు.ప్రస్తుతం యుద్ధాలు కాదు కావాల్సింది శాంతి అన్నారు.శాంతి కోరుకున్న ప్రతిచోట ప్రశాంతంగా జీవనం సాగుతుందన్నారు.యుద్ధం అంటే మనుషులను చంపడం ఆస్తుల్ని ధ్వంసం చేయడమే కదా అని పేర్కొన్నారు.ఈ సెమినార్ లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హషం, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం,ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి,రాష్ట్ర రైతు మహిళా కన్వీనర్ కందాల ప్రమీల,యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెరమళ్ళ వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాల్లం మహేష్, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సమితి కన్వీనర్ రాములు,టిఆర్టిఎఫ్ జిల్లా కార్యదర్శి తరాల పరమేష్,దండంపల్లి సత్తయ్య,లక్కపాక రాజు,అవుట రవీందర్,పెంజర్ల సైదులు,పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, ఖమ్మంపాటి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భద్రత, రక్షణపై అవగాహన


**- కాటారం పంచాయతీ, పాలిటెక్నిక్ కాలేజీలో సదస్సులు**



కాటారం, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని కాటారం గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో, పాలిటెక్నిక్ కళాశాలలో పోలీసులు, సఖీ, భరోసా టీం లు వేర్వేరుగా మంగళవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు బాలల భద్రత, రక్షణ, మాదక ద్రవ్యాల వ్యతిరేక సంక్షేమ వారంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ల ఫోరం డివిజన్ అధ్యక్షుడు, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి హాజరై, ప్రసంగించారు. పిల్లలు చదువులో ముందంజలో ఉండి అనుకున్న లక్ష్యం చేరుకోవాలనీ కోరారు. ఈనాటి బాలబాలికలే రేపు ఈ దేశానికి వెన్నెముక లాంటి వాళ్ళని, పిల్లలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని, ఈ వయసులో ఎలాంటి ఆకర్షణకు గురి కాకుండా ఉండాలనీ సూచించారు. తల్లి తండ్రులను గౌరవించాలని కోరారు. ఎంతో కష్టపడి మనల్ని చదివిస్తున్నప్పుడు తల్లితండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా, అనుకున్న లక్ష్యం చేరి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సర్పంచ్ పంతకాని సడవలి ఆకాంక్షించారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ మంతెన మౌనిక మాట్లాడుతూ పిల్లలకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలనీ , హిమోగ్లోబిన్ రక్తం 12.5 శాతం ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు. అలాగే 14 సంవత్సరాలు నిండిన పిల్లలు సర్వికల్ క్యాన్సర్ రాకుండా చూసుకోవాలని వివరించారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్యాంపు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఆరోజు వచ్చి అందరూ ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సఖి సెంటర్ ఇన్చార్జి గాయత్రి మాట్లాడుతూ కిశోర బాలికలు ఎదుగుతున్న వయసు కలిగి ఉంటున్నందున, సమాజంలో ఎలా ఉండాలి, ఎలా ముందుకు వెళ్లాలో సవివరంగా తెలియజేశారు. ఆరోగ్యపరంగా జంక్ ఫుడ్స్ కి దూరంగా ఉండాలని, వీటి వలన మనం చాలా అనారోగ్య పాలవుతామని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే ఏలాంటి పని అయినా చేయవచ్చని హితవు పలికారు. అంతేకాకుండా కిషోర్ బాలికల వయసులో ఎలాంటి ఆకర్షణలకు గురి అవ్వకుండా, వారు లక్ష్య సాధనకు చేరుకోవడానికి కృషి చేయాలని వివరించారు. అనవసరమైన విషయాల పట్ల ఆసక్తి చూపకుండా ఉండాలని ఉద్బోధించారు. ఎవరి పట్లయినా ఎటువంటి ఆపదలు లాంటివి ఎదురైతే ముందుగా బయటకు చెప్పుకోగలగాలని, చెప్పడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చని, అలాగే తల్లిదండ్రులతో స్నేహభావంతో ఉంటూ వారికి అన్ని విషయాలు పంచుకుంటూ సమస్యల్లో పడకుండా ఉండాలని సఖీ కేంద్రం ఇంచార్జీ గాయత్రి సమగ్రంగా వివరించారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో అనవసరమైన అప్స్ ఉపయోగిస్తూ సమస్యలలో పడకుండా ఉండి, ఈ వేసవి కాలం సెలవుల్లో వివిధ రకాలైన శారీరక, మానసిక వికాసానికి దోహదపడే రంగాల్లో నైపుణ్యం తీసుకుంటూ, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఆపద సమయంలో హెల్ప్ లైన్ నెంబర్స్ అయినటువంటి 1098,181,100 వాటి గురించి సవివరంగా వివరించారు. అంగన్వాడి సూపర్వైజర్ శివరాణి మాట్లాడుతూ కిశోర బాలికలకు చిరుధాన్యాల పైన అవగాహన, రక్త హీనతను తగ్గించడానికి ప్రతిరోజు అంగన్వాడీ సెంటర్ ద్వారా అందజేస్తున్న పల్లి పట్టి, బాలామృతం తప్పనిసరి తీసుకొని హిమోగ్లోబిన్ శాతం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా క్రాంతి పథం ఏపిఎం రవికుమార్, సఖి డి హెచ్ ఈ డబ్ల్యూ గాయత్రి, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్స్ శివరాణి ,వీణ, ఎండి పర్వీన, ఎమ్మెస్ ప్రెసిడెంట్, మహిళా సంఘం సీసీలు, వివోఏలు, అంగన్వాడీ టీచర్స్, కిషోర్ బాలికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాటారం పాలిటెక్నిక్ కళాశాలలో షీ టీం, భరోసా బృందం విద్యార్థులకు బాలికల రక్షణ, భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆపరేషన్ స్మైల్ ముస్కాన్, బాల్యవివాహాలు తదితర అంశాలపై కాటారం ఎస్ ఐ శ్రీనివాస్ అవగాహన కల్పించారు.

# హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు పునాది

**- ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తరిగొప్పుల శంకరయ్య జీ**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రెస్ 28.శ్రీ అభయాం జనేయ స్వామి సహిత జిటేశ్వర కాశి విశ్వనాథ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో రేణుకుంట ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తరిగొప్పుల శంకరయ్య జీమాట్లాడుతూ, హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు పునాదిలాంటిదన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల ,ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి–సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు.ఈ సందర్భంగా మహిళా వక్త శ్రీమతి లెక్కల రమాదేవి , విష్ణు సేవనంద స్వామిజీ మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు దేవా రాజు , సమితి బాధ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్ ,వివిధ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మరియు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యము కొనుగోళ్లకు ఏర్పాట్లు చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిది ( విజన్ ఆంధ్ర )ఏప్రిల్: 28 జిల్లాలో యాసంగి వరి ధాన్యము కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ శాఖ, సహకార శాఖ, పౌర సరఫరాల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల తో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా సహకార శాఖ అధికారి బి మనోహర్, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల శాఖ రజిత తో కలిసి అదనపు కలెక్టర్ ఎం, డెవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో యాసంగి వరి ధాన్యము కొనుగోళ్లకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. సెర్ఫ్ ఆద్వర్యంలో 14 కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ, ఆద్వర్యంలో 19 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాసంగి వరి ధాన్యం ఎ గ్రేడుకు క్వింటాలుకు 2389 రూపాయలు,, సాదారణ రకం ధాన్యం క్వింటాలుకు 2æ69 రూపాయల మద్దతు ధర , సన్న రకం వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాలు విశాల ప్రదేశంలో ఉండేలాగా కొనుగోలు కేంద్రాలలో రైతులాకు ఇబ్బందులు లేకుండా నీడా, త్రాగు నీరు, ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్లు, వెలుతురు, టార్పలిన్ కవర్లు, గన్నిబ్యాగులు అందుబాటులో ఉండేలా సిద్దం చేసుకోవాలన్నారు. ప్రస్తుతము వరి ధాన్యం కోతలు మొదలైందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ళు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యము కొనుగోళ్ళు పూర్తిగా ఓ పి ఎం ఎస్ విధానంలో ఉంటుందని తెలిపారు. రైతులు తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించి మద్దతి ధర పొందేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో కాగజ్ నగర్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మనోహర్, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార శాఖ, సెర్ఫ్ అధికారులు, సెంటర్ ఇంచార్జులు, పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ) : నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభ్యర్థులు హాల్ టికెట్ లోని సూచనలను తప్పక పాటించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు నీట్ పరీక్షను ఎలాంటి పొరపాట్లు జరుగకుండా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు ఆదేశించారు. మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో మొత్తం 1179 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నీట్ నిర్వహించే నాలుగు పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, గతేడాది మాదిరే పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ లోనీ నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పరీక్ష రాసేందుకు రావాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి విధిగా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి కేంద్రంలో సిఎస్, అబ్జర్వర్లు, ఇతర సిబ్బందితోపాటు తహసిల్దార్ స్థాయి అధికారులు, ఎస్సై, ఒక గన్మెన్, నలుగురు కానిస్టేబుల్స్ తో కూడిన పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో ఆపరేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, తదితర అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ తరఫున సకాలంలో బస్సులను నడపాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులకై అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రాథమిక వైద్యం, అంబులెన్స్, వీల్ చైర్లు ,ఫైర్ వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి మొబైల్ ఫోన్ లు పరీక్ష కేంద్రం లోకి అనుమతిలేదన్నారు.అభ్యర్థులను పూర్తి స్థాయి లో చెకింగ్ చేయాలనీ , ఎంతో ప్రాధాన్యతతో కూడిన నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లాఅధికారులు కృషి చేయాలనీ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అదనపు ఎస్పీరాము నాయక్, నీట్ సిటీ కోఆర్డినేటర్ , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సప్త శిరస్సు నాగదేవత ఆలయ వార్షికోత్సవం

**- డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో వేడుకలు, అన్నదానం**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల పట్టణంలోని గాంధీనగర్ ఎస్ డబ్ల్యూ సి గోదాం సమీపంలో గల శ్రీ సప్త శిరస్సు నాగదేవత ఆలయం 19 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, ఆలయ అర్చకులు ఎడ్ల బాలయ్య ఆధ్వర్యంలో వేడుకలు అంబరన్నంటాయి. ఉదయం 8 గం లకు గణపతి పూజ, పుణ్యాహవచనము,మండప స్థాపన,10 గం లకు గణపతి హోమం, రుద్ర హోమం, చండి హోమం,11 గం లకు బాలి హరన్న, 12 గం లకు పూర్ణహుతి,మంగళ హారతి కార్యక్రమాలను వేద పండితులు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సల్ల రమ్య మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయ వేడుకలను భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సప్త శిరస్సు నాగమ్మ దేవత కోరిన కోరికలను నెరవేరుస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వసం అని అన్నారు.ప్రతి పౌర్ణమి రోజున ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ వేడుకలకు మేయర్ ధర్ని మేయర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బాలయ్య మేయర్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మేయర్ మధుకర్ మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవం రోజునే మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సురేఖ ల వివాహ మహోత్సవం కలిసి రావడం ఆనందంగా ఉందన్నారు. కాగా సాయంత్రం ఆలయం నుండి ఓవర్ బ్రిడ్జి, బెల్లంపల్లి చౌరస్తా, పోలిస్టేషన్ రోడ్ మీదుగా పురవిధుల్లో శోభ యాత్ర చేపట్టారు.. ఈ కార్యక్రమం కార్పొరేటర్ లు ఖాలీద్, 22 వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల రోజా భక్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి

**- తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ) దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తూ, వారికి పెద్దన్నలా అండగా నిలుస్తున్నారని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు చెందిన 94 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, మోటార్ సైకిళ్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, ఇతర సహాయ ఉపకరణాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డిడబ్ల్యూవో విశ్వజలతో కలిసి చైర్మన్ ముత్తినేని వీరయ్య లబ్ధిదారులకు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో దివ్యాంగుల కోసం ఇంత విస్తృత స్థాయిలో ట్రై సైకిళ్లు, మోటార్ స్కూటర్లు, బ్యాటరీ వీల్‌చైర్లు, ఇన్నోవేటివ్ వీల్‌చైర్లు, బ్యాటరీ సైకిల్ బిజినెస్ కార్టు, స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, బిజినెస్ ఆటోలు పంపిణీ చేయడం ఇదే మొదటిసారి అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే దివ్యాంగురాలు రజనీకి ఉద్యోగం కల్పించే ఫైల్‌పై తొలి సంతకం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. అదేవిధంగా, దివ్యాంగుల ఆర్థిక స్వావలంబన కోసం మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కూడా తొలి సంతకం చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలలో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిందని, విద్య మరియు వైద్య రంగాలలో కూడా వారికి ప్రత్యేక రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వారికి ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. దివ్యాంగుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం కింద అదనంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో 75 శాతం వైకల్యం ఉన్నవారికే పరికరాలు అందించేవారని, ప్రస్తుతం 40 శాతం వైకల్యం ఉన్నవారికీ ఉపకరణాలు, వాహనాలు అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల ప్రతిభను ప్రోత్సహించడంలో భాగంగా, వరంగల్‌కు చెందిన పారా-అథ్లెట్ జీవాంజి దీప్తి ఒలింపిక్స్‌లో పతకం సాధించిన సందర్భంగా రూ.1 కోటి నగదు బహుమతితో పాటు ఉద్యోగం కల్పించినట్లు గుర్తుచేశారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నిజమైన పెద్దన్నగా నిలుస్తున్నారని ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూలి, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా కృషి చేస్తోందన్నారు. వరంగల్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, మౌలిక వసతుల విస్తరణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను సమగ్రంగా గుర్తించి, వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం పొందేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.దివ్యాంగుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తామని, వారికి అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి లోటు ఉండనివ్వమని హామీ ఇచ్చారు. దివ్యాంగులు సమాజంలో సమాన అవకాశాలతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాలని ఆయన తెలిపారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సమాజ అభివృద్ధిలో దివ్యాంగుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారి సామర్థ్యాలను ప్రోత్సహించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉపకరణాలను పంపిణీ చేస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారం, అవకాశాలను సద్వినియోగం చేసుకుని దివ్యాంగులు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, పలువురు అధికారులతో పాటు దివ్యాంగుల అసోసియేషన్ల ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# మోడీ సభను విజయవంతం చేద్దాం

**- మే 10న హైదరాబాద్ కు రానున్న ప్రధాని మోడీ**

**- 2026 మే 10 ఆదివారం జరిగే భారీ బహిరంగసభకు తరలిరావాలి**

**- వైద్య బృందం ఆధ్వర్యంలో అవగాహన జనసమీకరణ**

**- బిజెపి రాష్ట్ర మెడికల్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ) : 2026 మే 10 ఆదివారం జరిగే మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని బిజెపి రాష్ట్ర మెడికల్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్ర రావు ఆదేశం మేరకు రాష్ట్ర మెడికల్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ జనసమీకరణ చేయనున్నామని ఆయన స్పష్టం చేశారు. మంగళ వారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల మా శారద ఆసుపత్రి బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రెండున్నర సంవత్సరాల తరువాత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి రానున్నారని ఆయన స్పష్టం చేశారు. మే 10 ఆదివారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ లో గల పరేడ్ గ్రౌండ్ లో జరుగబోయే భారీ బహిరంగ సభకు జన సమీకరణ చేయనున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర మెడికల్ సెల్ ఆధ్వర్యంలో వైద్య వృత్తిలో కొనసాగుతున్న సిబ్బందిని భారీ బహిరంగ సభకు హాజరయ్యే విధంగా నాకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సెల్ జిల్లా నాయకులు పి. నర్సిములు, డాక్టర్ యాదయ్య ఆర్ఎంపి వైద్యులు వడ్ల రాములు జిల్లా మీడియా సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంపద కార్పొరేట్లకు కట్టబెడుతున్న పాలకవర్గాలు

**- మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి**

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి**




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ): 140వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, కార్మిక హక్కులను కాలరాస్తూ వారు సృష్టించిన సంపదను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర విధానాలపై మేడే స్పూర్తితో పోరాటాలు నిర్వహించాలని సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి పిలుపునిచ్చారు. మంగళవారం గుండ్లసింగారం గ్రామంలోని సురవరం సుధాకర్ రెడ్డి కాలనీలో ఆ కాలనీ ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి హాజరై మాట్లాడుతూ మేడే ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేసే విధంగా మేడే స్పూర్తితోని మరో ఉద్యమానికి సిద్ధమయ్యే విధంగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రధానంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా రూపొందించి ఎన్నో ఏళ్లుగా కార్మిక వర్గం సాధించుకున్నటువంటి హక్కులను కుదించి కార్మిక వర్గం సృష్టించిన సంపదను కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయలను రాయితీపరంగా ఇచ్చేటువంటి ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోవాలని కోరారు. భారత్ లో సంపద పెరుగుతున్నప్పటికీ ఆ సంపద కేంద్రీకృతమై ఒక శాతం కుబేర్ల దగ్గర సంపద పోగు పడటంతో దేశంలో పేదరికం, నిరుద్యోగిత, ఆకలి అనారోగ్యం సాధారణమైపోయిందనీ అన్నారు. 44 కార్మిక చట్టాలను తొలగించి 4 కోడ్స్ గా మార్చి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా తయారుచేసిన కోడ్స్ ను విరమించుకొని యధావిధిగా సామాన్య కార్మికులకు కూడా ఉపయోగపడే విధంగా ఉండే కార్మిక చట్టాలను ఎదా విధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల హామీలను తుంగలో తొక్కి కార్మికులకు కనీస హక్కులు కూడా లేకుండా ఉండే విధంగా ప్రయత్నం చేస్తుందన్నారు. కార్మికుల హక్కులకై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని అందులో భాగంగా మే 1వ తేదీన జరిగే మేడే ఉత్సవాలను హనుమకొండ జిల్లాలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను నిర్వహించాలని ఆ మేడేస్పూర్తితోని కార్మికుల హక్కుల సాధనకు సిద్ధ కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, మామునూరి దామోదర్, గుడికందుల శివ, పూజారి నరేందర్, మాలోత్ మంగ, బైసా మౌనిక, నలువాల సంధ్య, గుంటీ రజిత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెట్రోలు, డీజిల్ కొరత లేదు

**- కొరత అంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు**

**- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో పెట్రోలు, డీజిల్ ఇంధన కొరత లేదని, వివిధ పెట్రోలియం సంస్థల ద్వారా డీజిల్, పెట్రోలు నిల్వలు అందుబాటులో ఉండే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఆందోళన చెందవద్దని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో పెట్రోలు, డీజిల్ సరఫరాపై పెట్రోలియం సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ఎనర్జీ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ పెట్రోలియం సంస్థల పెట్రోలు, డీజిల్ నిల్వలు గురించిన వివరాలను ఆయా సంస్థల ప్రతినిధులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ జిల్లాలో పెట్రోలు డీజిల్ కొరత లేనప్పటికీ పెట్రోల్ బంకుల్లో డీజిల్ పెట్రోల్ కొరకు క్యూలైన్లో ఉంటున్నారని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ కొరత అంటూ అసత్య ప్రచారం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ కు ఎలాంటి కొరత లేదని అన్నారు. పెట్రోల్ బంకుల్లో క్యూ లో ఉన్న వాహనదారులకు పెట్రోల్, డీజిల్ పోయాలని అన్నారు. అర్బన్ ప్రాంతంలో బాటిళ్లు, క్యాన్లలో పోయడం ద్వారా వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ డీజిల్ కోసం వచ్చే వాహనాల వారికి ప్రాధాన్యత ఇచ్చి పెట్రోల్, డీజిల్ పోయాలన్నారు. జిల్లాలో పెట్రోలు, డీజిల్ కు ఎలాంటి కొరత లేదని, కొరత అంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని పెట్రోలియం సంస్థలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎండి వాజీద్ అలీ, జిల్లా రవాణా శాఖ అధికారి వేణుగోపాల్, డి డబ్ల్యు ఓ విశ్వజ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమకళా, ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్, భారత్ పెట్రోలియం సేల్స్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్ కు దళిత రత్న



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారి చేతుల మీదుగా దళిత రత్న అవార్డును స్వీకరించిన భద్రాద్రి జిల్లా జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్. సోమవారం నాడు హైదరాబాదులోని బషీర్బాలో గల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో గౌరవ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గారి చేతుల మీదుగా 2026 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు ను సుదర్శన్ కు అందించారు. అవార్డు గ్రహీత నిట్ట సుదర్శన్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నా పోరాట స్పూర్తిని గుర్తించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ జయంతి 2026 ఉత్సవాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి నన్ను దళితరత్న అవార్డుతో సత్కరించడం నాపై ఉన్న బాధ్యతను మరింత పెంచింది. నా కలం ద్వారా బాధితులకు న్యాయమందే విధంగా కృషి చేస్తానని నాకు ఈ అవార్డు రాక కొరకు సహకరించిన అందరికీ మరోసారి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకున్నాను..ఈ సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ గారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అనేక ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను కమిషన్ దృష్టికి తీసుకువచ్చి ఎప్పటికప్పుడు బాధితుల పక్షాన నిలబడే నిట్ట సుదర్శన్ గుర్తించి అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నాడు. దీంతోపాటు నిట్ట సుదర్శన్ గారి బాధ్యత పెరిగింది నిజాయితీగా బాధితుల పక్షాన న్యాయం కోసం పాటుపడతాడని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు జిల్లా శంకర్ మరియు రాంబాబు నాయక్, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఉత్తం శ్రీనివాస్, మరియు మాల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నిమ్మ బాబురావు గారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు..

# ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ) : హైదరాబాద్ : విద్యార్థుల సమస్యల పరిష్కారంకై సిఎం ఇంటికి పాదయాత్రగా వెళుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టును సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం (ఏప్రిల్ 28) ఉదయం హిమాయత్ నగర్‌లోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరిన విద్యార్థి నాయకులను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారని తెలిపారు. నిరసనకారులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు.అలాగే ఆయా జిల్లాలలో కూడా ఎక్కడికక్కడ విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. విద్యార్థుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే, అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ఫీజు రీఎంబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిల చెల్లింపులో జాప్యం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లు, మెమోలు, టీసీలు ఇవ్వకుండా వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించి విద్యార్థులకు భరోసా కల్పించాలని, లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# వడాదెబ్బతో తండ్రి మృతి ...అనాధలయినా పిల్లలు.



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 28 : వాంకిడి మండలం కొత్త దుబ్బగూడ గ్రామానికి చెందిన చిచొల్కర్ రాందాస్ కులావృత్తి అయినటువంటి చేపల వేటకు వెళ్లినారు చేపలు పట్టుకొని వచ్చిన అతనికి ఎండకు వడదెబ్బ తకడం వలన సాయంత్రం తీవ్ర వాంతులు వీరేచనలు చెయ్యడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ అస్పత్రికి తరలించిన ఫలితం లేకుండా పోయింది మృతునికి ఒక కుమార్తె ,ఒక కుమారుడు ఉన్నారు చిన్న తనంలోనే తల్లిని కోల్పోయిన చిన్నారుల ఇప్పుడు తండ్రి కూడా చనిపోవడంతో ఆనాధలుగా మారినారు అనాధలయినా చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు, తండ్రి పొచ్చు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపరు.

# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని వినతి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్ల శివారు సర్వే నం 342,343 లో 30 ఫిట్ల రోడ్డు లో సమాధి నిర్మాణం,అక్రమ కట్టడాలు జరుగుతున్నయని వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ కు వినతి పత్రం అందజేశారు.అక్రమ కట్టడాల వల్ల అక్కడ వెంచర్ కు రోడ్డు లేకుండా పోతుందని, వెంచర్ కు సంబంధించి రోడ్డు ను ఏర్పాటు చేసి ఇవ్వగలరని కోరారు.సమాధి ఏర్పాటు తో కాలనీ ప్రజలకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా తమరు వెంచర్ కు సంబందించిన రోడ్డు ను ఏర్పాటు చేసి ఇవ్వగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో శంకరయ్య, రౌతు రవి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ కె.హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 28 : రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో జిల్లాలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 10 వ తరగతి పూర్తి చేసిన విదార్థినిలు ఈనెల 25 నుండి 27వ తేదీ వరకు భువనగిరి జిల్లా మొతుకుర్ మండలంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరుపున పాల్గొని రాష్ట్ర స్థాయి లో కాంస్య పతకం సాధించారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఈడ రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చి పతకాలు సాధించడంలో కృషి చేసిన డి వై ఎస్ ఓ అష్ఫక్ హైమద్, పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మల్లీశ్వరి సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ రాష్ట్ర ప్రతినిధులు సైనీ రవికుమార్, సోమశేఖర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి హరిచరన్, డి ఎస్ ఓ షేక్, ఫూట్ బాల్ కోచ్ రవి, ఖేలో ఇండియా కోచ్ కడతల రాకేష్, పి డి లక్ష్మి పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ మెరుపుదాడి

**- 10 మంది అరెస్ట్ 9 మంది పరారీ**

**- రూ.42,460 నగదు, సెల్‌ఫోన్లు, బైకులు స్వాధీనం**

కొత్తగూడెం బ్యూరో చంద్రుగొండ ఏప్రిల్ 29 ( విజన్ ఆంధ్ర): జిల్లాలో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రుగొండ మండలంలోని గుర్వాయగూడెం శివార్లలో నడుస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్వాయగూడెం అటవీ ప్రాంతంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై అకస్మాత్తుగా దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో 9 మంది అక్కడి నుంచి పరారైనట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్ స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు. దాడిలో రూ.42,460 నగదుతో పాటు 9 సెల్‌ఫోన్లు, 7 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్ స్పెక్టర్ రమాకాంత్ స్పష్టం చేశారు. పేకాట స్థావరంపై పోలీసుల దాడిని స్థానికులు అభినందిస్తున్నారు. ఈ ఘటనపై చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను ఖచ్చితంగా పూర్తి చేయాలి


**- ఎస్‌డీసీ శ్రీరామ్ ప్రసాద్**



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): 20022025 డేటా సమన్వయంతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను ఖచ్చితంగా పూర్తి చేయాలని హైదరాబాద్ సీఈఓ కార్యాలయం ఎస్‌డీసీ శ్రీ రామ్ ప్రసాద్ తెలిపారు. హైదరాబాద్ సీఈఓ కార్యాలయం ఎస్‌డీసీ శ్రీ రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మంలో 2002 నుండి 2025 వరకు ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనుల డేటా సమన్వయం పై మంగళవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు. ఎస్‌డీసీ శ్రీ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ 2002 నుండి 2025 వరకు ఉన్న రికార్డులను సమగ్రంగా సమన్వయం చేసి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను ఖచ్చితత్వంతో, సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దశలో డేటా నాణ్యతను నిర్ధారిస్తూ ఎటువంటి పొరపాట్లు లేకుండా పనులు నిర్వహించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, బిఎల్ఓలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అవసరమైన వివరాలను సకాలంలో అప్‌డేట్ చేస్తూ, పనుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్‌డీసీ (ఐపిటి రైల్వేస్) ఖమ్మం, ఎం.ఏ. రాజు సూపరింటెండెంట్ (ఎలక్షన్స్), అన్సారీ, నాయబ్ తహసీల్దార్ (ఎలక్షన్స్), ఖమ్మం (112), పాలేర్ (113) అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్లు (దీూం), బిఎల్ఓ సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# “పోలీసులు మీకోసం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అగర్వాడలో 100 హెల్మెట్స్ పంపిణీ”

**- “ప్రతి ప్రయాణం సురక్షితం కావాలి హెల్మెట్ తప్పనిసరి: ఎస్పీ నితిక పంత్”**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 28 : “పోలీసులు మీకోసం” మరియు “అరైవ్ అలైవ్” కార్యక్రమాల భాగంగా కెరమెరి మండలం అగర్వాడ గ్రామంలో కేరమేరి పోలీసుల ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తుల సహకారంతో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ నితిక పంత్ హాజరై, గ్రామస్తులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తుల చొరవతో గ్రామంలో 100 హెల్మెట్లు అందించాలనే సంకల్పం తీసుకోవడం అభినందనీయమని ఎస్పీ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. చిన్నపిల్లలు ప్రయాణించే సమయంలో కూడా హెల్మెట్ ధరింప చేయాలని, అలాగే వాహనంపై వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని తెలిపారు. వ్యక్తిగత భద్రతా జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. తదనంతరం గ్రామస్తులతో కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో గ్రామస్తుల బైక్ ర్యాలీ ని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కేరమేరి ఎస్సై మధుకర్, గ్రామ సర్పంచ్ రోజా సోనాజీ , గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ 28) : వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రతి నివాస ప్రాంతానికి నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్, విద్యుత్, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచినీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, శానిటేషన్, సాదా బైనామాలు, భూభారతి దరఖాస్తుల పరిష్కారం వంటి అంశాలపై వివరంగా చర్చించారు.మండలాల వారీగా గ్రామాల్లో నీటి సరఫరా పరిస్థితి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, మరమ్మతులు అవసరమైన పనులపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత వేసవిలో సమస్యలు ఎదురైన ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే ముందుగానే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు కావాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధి స్పష్టంగా తెలిసేలా ప్రతి గ్రామ పంచాయతీకి సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలని, బిల్లులు ఆలస్యం లేకుండా వెంటవెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.సాదా బైనామాలు, భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖకు సంబంధించి లో వోల్టేజ్, ట్రాన్స్ఫార్మర్లు, లైన్ల మరమ్మత్తులు వంటి సమస్యలను 15 రోజుల్లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ డెయిరీ విజయవంతానికి సమగ్ర ప్రణాళిక అమలు చేయాలి

**- ఇందిరా మహిళా డెయిరీపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): ఇందిరా మహిళా డెయిరీని విజయవంతం చేసేందుకు విజయ డెయిరీ నమూనాను అనుసరిస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ అమలులో వ్యవస్థీకృత విధానాన్ని అనుసరించాలని సూచించారు. విజయ డెయిరీ ప్రతినిధులను కూడా ఆ బోర్డులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. దీనివల్ల మహిళా సంఘాలకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, కార్యక్రమం సమర్థవంతంగా నడుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో రోజుకు సుమారు 6 వేల లీటర్ల పాలను విజయ డెయిరీ సేకరిస్తుండగా, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా దశల వారీగా 40 వేల లబ్ధిదారులకు పశువులు పంపిణీ చేసి, రోజుకు 80 వేల లీటర్ల పాలు సేకరించే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. విజయ డెయిరీ నమూనాను ప్రతిరూపంగా తీసుకుని, అవసరమైన విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, రిటైర్డ్ ఉద్యోగుల మార్గదర్శకత్వాన్ని వినియోగించు కోవాలని సూచించారు. శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రతి నిర్ణయాన్ని లిఖిత పూర్వకంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎంఎన్ఆర్ఈజీవి (NREGS) నిధులను లబ్ధిదారుల పశువుల షెడ్ల నిర్మాణానికి వినియోగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పశువుల కొనుగోలు లబ్ధిదారుల ఆమోదంతోనే జరగాలని, కొనుగోలు మార్గదర్శకాలపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. బీఎంయూ స్థాయిలో విజయ డెయిరీ సిబ్బంది నమూనాను అనుసరించి, అదే విధానాన్ని ఇందిరా మహిళా డెయిరీలో అమలు చేయాలని, మహిళలు వివిధ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లబ్ధిదారులకు సబ్సిడీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (రాణివి)తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, లబ్ధిదారుల కోసం నాన్-ఆపరేటివ్ బ్యాంక్ ఖాతాలను ప్రారంభించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్రానికి రోజు ఇతర రాష్ట్రాల నుంచి అనేక లీటర్ల పాలు దిగుబడి అవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ పశువుల పంపిణీ ద్వారా ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే పాలను సమర్థవంతంగా సేకరించేలా అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకుని, దశలవారీగా పాల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు అమలు విధానంపై వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రాజెక్టు విజయవంతం కోసం అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ., ట్రైబల్ వెల్ఫేర్, బిసి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఏపిఎం., సంబంధిత మండల ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసలై జీవితాలను చిత్తు చేసుకోవద్దు

**- కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర) : కొత్తగూడెం పట్టణంలో గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు చర్యలు కట్టుదిట్టం చేశారు. వివిధ సందర్భాల్లో గంజాయి సేవిస్తూ పట్టుబడిన యువకులకు, వారి తల్లిదండ్రుల సమక్షంలో కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు. కొత్తగూడెం టౌన్‌తో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి సేవిస్తూ కేసులు నమోదైన యువకులను పిలిపించి, వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలవడం వల్ల యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. యువత మంచిగా చదువుకుని కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మార్గదర్శకత్వంలో కొత్తగూడెం పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో గస్తీని మరింత పెంచి, ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ సిఐ కరుణాకర్, త్రీటౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

**- జిల్లా కలెక్టర్ హరిత**




అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్:28 జిల్లాలో వేసవిలో త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని విడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జూమ్ మీటింగ్ ద్వారా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతి అధికారులు, పంచాయతి కార్యదర్శులు , మిషన్ భగిరత ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ గ్రామాలలో చేతి పంపులు, బోర్ వేల్స్ మరమ్మత్తులు, పైప్ లైన్ మరమ్మత్తులను వెంటనే చేపట్టాలన్నారు. మారుమూల గ్రామాలకు మిషన్ భగిరత నీరు అందని సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతి ట్యాంకర్ ల ద్వారా త్రాగు నీరు అందించాలని కలెక్టర్ అన్నారు. గ్రామాలలో చేతి పంపులు ఎండిపోతే ప్రత్యామ్నాయంగా వ్యవసాయ బావులు, వ్యవసాయ పంపు సెట్లను గుర్తించి యజమానులతో సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామాలలోని ప్రతి ఇంటింటికి మిషన్ భగిరత అందేవిధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. త్రాగు నీటికి ఇబ్బందులు వున్నా గ్రామాలలో గ్రామ పంచాయతి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి వాటి వివరాలను లాక్ బుక్ లో నమోదు చేయాలన్నారు. త్రాగు నీటి సమస్య ఏర్పడితే వెంటనే మిషన్ భగిరథ అధికారులకు సమాచారం అందించాలన్నారు. సర్పంచులు, వార్డు సభ్యులతో పంచాయతి కార్యదర్శులు సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామాలలో వీది దీపాలు పగలు పూట కూడా వేలుగుతున్నాయని వెంటనే ఆన్ ఆఫ్ స్విచ్చు బోర్డులు, ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ కార్యక్రమమును వంద శాతం పూర్తి అయ్యేలా పంచాయతి కార్యదర్శులు బి ఎల్ ఓ లకు సహకరించాలన్నారు. జనాభ గణన లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ పై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి స్వీయ గణన చేసుకునేల ప్రజలకు అవగాహన పర్చాలన్నారు. ఉపాది హామీ పని ప్రదేశాలలో త్రాగు నీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా పంచాయతి కార్యదర్శులు పర్యవేక్షించాల న్నారు. వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో చేపడ్తున్న ఫార్మర్ రిజిస్ట్రి ప్రక్రియలో రైతులు తమ వివరాలను నమోదు చేసుకునేల వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో డి ఆర్ డి ఓ దత్తారావు , మిషన్ భగిరత ఈ ఈ సిద్దిక్, గ్రేడ్ ఈ ఈ రాకేష్, డి ఎల్ పి ఓ ఉమర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# వినోబా నగర్ అటవి శాఖ నర్సరీని సందర్శించిన డి ఎఫ్ ఓ



జూలూరుపాడు ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, కొత్తగూడెం డి ఎఫ్ ఓ క్రిష్ట గౌడ్ మంగళవారం వినోబా నగర్ నర్సరీని ఆకస్మికంగా సందర్శించారు. నర్సరీలో మొక్కలను పరిశీలించి వాటి సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను మొక్కల పెరుగుదలకు కావలసిన ఎరువులను సంబంధిత అధికారుల సూచనలు మేరకు మందులు విచికారి చేయవలసింది గా సిబ్బందికి సూచించారు. వచ్చే సంవత్సరం ప్లాంటేషన్కు మొక్కలు అందించడానికి ఇప్పటినుండే ప్లానింగ్ తో నర్సరీ పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ ప్రసాదరావు, బీట్ ఆఫీసర్ రేఖా, సెక్షన్ ఆఫీసర్ మల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పిఎస్ఆర్ 40 వ వివాహ వార్షికోత్సవం

**- అన్నదానం చేపట్టిన మేయర్, కార్పొరేటర్లు**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్ర ): మంచిర్యాల శాసన సభ్యులు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు 40 వ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేటర్ తూముల నరేష్, కో అప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, రానున్న రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని కోరారు. ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మంచిర్యాల శాసనసభ్యులు, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్చంను అందించిన నూతన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)

- యువరాజ్ మార్మట్.




అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్: 28 సమీకృత కలెక్టరేట్ భవనంలోని కలెక్టర్ చాంబర్ లో ఇటీవల జిల్లాకు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలుగా ప్రమోషన్ పై వచ్చిన యువరాజ్ మార్మట్ కలెక్టర్ హరితను కలిసి పుష్ప గుచ్చం అందించారు.అనంతరం తన చాంబర్ లో అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంలో కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి వై. సంపత్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్ అదనపు కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా

**- సీపీ సునీల్ దత్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా వుందని, ప్రజలు ఆందోళన చెందవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో ఇంధనం వున్నప్పటికి లేదని నిరాకరించినా, లేదా అధిక ధరలకు విక్రయించినా, వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ లేదని, ఏ ఒక్కరూ భయపడాల్సిన పనిలేదని, ఎవరూ అపోహలు నమ్మి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవద్దని, అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని కోరారు. ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

# నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్న పోలీసులు.



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 28. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని కొమురవెల్లి గ్రామంలో నిషేధిత 175 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నా పోలీసులు దీని విలువ సుమారు 4,37,500 రూపాయలు కాగా ఇందులో ముగ్గురి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలిపిన పోలీసులు. ఈ సందర్భంగా సిఐ సంజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు కొమురవెల్లి గ్రామానికి చెందిన గజ్జెల సూర్యకాంత్ తన ఇద్దరు స్నేహితులైన ధోని రాజేష్,కొల్లూరి సాయికిరణ్ కొమురవెల్లి వీరందరూ కలిసి ఆంధ్రప్రదేశ్ లోని శ్రీనివాస్ వద్ద నుండి తెలంగాణ లోని కొన్ని గ్రామాలకు నిషేధించిన పత్తి విత్తనాలను వాటిని వాడితే అధిక దిగుబడి వస్తుందని మోసపూరిత మాటలు చెప్పి వాటిని రైతులకు విక్రయిస్తున్నారు.ఈ విధంగా రైతులని మోసం చేస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నారు .ఈ విత్తనాలను శ్రీనివాస్ అనే వ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు .

# డ్రగ్స్‌కు బానిసలు కాకుండా యువతను కాపాడుకుందాం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్.**

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ) : డ్రగ్స్‌కు బానిసలుగా మారకుండా యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలియజేసారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ కోసం సంబంధిత పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమీషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుకోవడంతో పాటు, పెండింగ్ కేసుల, కేసుల పురోగతికై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులు సూచనలు, సలహాలను అందజేసారు. అనంతరం అధికారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మూగ జీవాల అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా వుండాలని, ముఖ్యంగా ఇతర



ప్రాంతాలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాకుండా అలాగే ఇక్కడి ఇతర ప్రతి ప్రాంతాలకు మూగ జీవాలను తరలించకుండా జాగ్రత్త పడాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్ణీత సమాయాల్లో షాపులు మూసి వేసే విధంగా స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, సమయ పాలన పాటించని షాపుల యజమానులను కేసులను నమోదు చేయడంతో పాటు వారి డిసిపి స్థాయి పోలీస్ అధికారుల ఎదుట బైండోవర్ చేయాల్సి వుంటుందని, అలాగే పెట్రోల్, డిజిల్ కోరతపై తప్పుడు ప్రచారం కారణంగా పెట్రోల్ బంకులకు తరలివస్తున్న రద్దీని దృష్టిలో వుంచుకొని ఎలాంటి శాంతి భద్రత సమస్యలు రాకుండా స్థానిక పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా విద్యా సంస్థలతో పాటు, గ్రామాల్లో, ప్రధాన కూడళ్ళల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలోని ఎలాంటి పొగాకు ఉత్పత్తులకు సంబంధించి విక్రయాలు జరగకుండా తగు చర్యలు చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ మత్తు పదార్థాల నియంత్రణతో పాటు, పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారు కావడంలో ను ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా నగదు రివార్డులతో ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, అదనపు డిసిపిలు రవి,బాలస్వామి,సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, సబ్-ఇన్స్‌పెక్టర్లు పాల్గోన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**- వ్యవసాయ అధికారులు, పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేయాలి**
**- ఎవరైనా పట్టుబడితే కేసులు నమోదు చేయాలి**
**- సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలి**
**- ఫార్మర్స్ రిజిస్ట్రీ పూర్తి చేయాలి**



రాజన్న సిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్ర): జిల్లాలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హెచ్చరించారు. రానున్న ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో నకిలీ విత్తనాల నియంత్రణ, సన్న వడ్ల, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, ఫార్మర్స్ రిజిస్ట్రీ పూర్తి తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యానవన, సహకార, పోలీస్ శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో రూపొందించిన సన్న వడ్ల రకాలు, ఆయిల్ పామ్ సాగు పూర్తి వివరాలతో రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడా ఏ విధమైన నకిలీ విత్తనాలు విక్రయాలు, కంపెనీ వివరాలు లేకుండా విడిగా విత్తనాల అమ్మకాలు చేయకుండా వ్యవసాయ, పోలీస్ శాఖ సంయుక్తంగా దాడులు చేయాలని, ఏమైనా విక్రయాలు ఉంటే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నేరుగా వచ్చి విత్తనాలు విక్రయించే వారి వద్ద రైతులు తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఫార్మర్స్ రిజిస్ట్రీ ఇప్పటిదాకా 73 శాతం పూర్తి చేశారని వెల్లడించారు. వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలు, రైతులను నేరుగా కలిసి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో సన్న వడ్లు సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాప్ లు, రెసిడెన్షియల్ విద్యాలయాలు, మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. అలాగే రూ. 500 బోనస్ కూడా ఇస్తుందని వెల్లడించారు. జిల్లాలోని రైతులు సన్నవడ్లు సాగు చేసేలా.. యాజమాన్య పద్ధతులు తెలిపి ప్రోత్సహించాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని పొందవచ్చుని, పంట సాగుకు రైతులు ముందుకు వచ్చేలా వివరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆసక్తి ఉన్న రైతులను వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు నేరుగా కలిసి మాట్లాడాలని ఆదేశించారు. ఉద్యానవన శాఖ అధికారులకు 500 ఎకరాలు, మండల వ్యవసాయ అధికారులకు 50, ఏఈఓ లకు 30, ప్రతి పీఏసీఎస్ బాధ్యులు 120 ఎకరాల చొప్పున లక్ష్యంగా నిర్ణయించి.. ఆయిల్ పామ్ సాగుకు రైతులు డీడీలు చెల్లించేలా చూడాలని ఆదేశించారు. ఇప్పటికే చెల్లించిన వారికి డ్రిప్ ఇరిగేషన్, మొక్కలు అందజేసి నాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ దినకర

ఖమ్మం, ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ) : ఇందిరా మహిళా డెయిరీని విజయవంతం చేసేందుకు విజయ డెయిరీ నమూనాను అనుసరిస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మంగళవారం కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూలి ఇందిరా మహిళా డెయిరీ అమలులో వ్యవస్థీకృత విధానాన్ని అనుసరించాలని సూచించారు. విజయ డెయిరీ ప్రతినిధులను కూడా ఆ బోర్డులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. దీనివల్ల మహిళా సంఘాలకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, కార్యక్రమం సమర్థవంతంగా నడుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో రోజుకు సుమారు 6 వేల లీటర్ల పాలను విజయ డెయిరీ సేకరిస్తుండగా, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా దశల వారీగా 40 వేల లబ్ధిదారులకు పశువులు పంపిణీ చేసి, రోజుకు 80 వేల లీటర్ల పాలు సేకరించే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. విజయ డెయిరీ నమూనాను ప్రతిరూపంగా



తీసుకుని, అవసరమైన విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, రిటైర్డ్ ఉద్యోగుల మార్గదర్శకత్వాన్ని వినియోగించు కోవాలని సూచించారు. శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రతి నిర్ణయాన్ని లిఖిత పూర్వకంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎంఎన్ఆర్ఈజీఏ నిధులను లబ్ధిదారుల పశువుల షెడ్ల నిర్మాణానికి వినియోగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పశువుల కొనుగోలు లబ్ధిదారుల ఆమోదంతోనే జరగాలని, కొనుగోలు మార్గదర్శకాలపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. బీఎంయూ స్థాయిలో విజయ డెయిరీ సిబ్బంది నమూనాను అనుసరించి, అదే విధానాన్ని ఇందిరా మహిళా డెయిరీలో అమలు చేయాలని, మహిళలు వివిధ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లబ్ధిదారులకు సబ్సిడీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, లబ్ధిదారుల కోసం నాన్-ఆపరేటివ్ బ్యాంక్ ఖాతాలను ప్రారంభించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్రానికి రోజు ఇతర రాష్ట్రాల నుంచి అనేక లీటర్ల పాలు దిగుబడి అవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ పశువుల పంపిణీ ద్వారా ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే పాలను సమర్థవంతంగా సేకరించేలా అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకుని, దశలవారీగా పాల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు అమలు విధానంపై వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

# నూతన ఇండ్ల మంజూరుకు యూజర్ మాన్యువల్ విడుదల

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ) : కొత్తగా మంజూరు కావలసిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి గజిటెడ్ అధికారుల వెరిఫికేషన్ యూజర్ మాన్యువల్ విడుదల చేయబడినదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. మంగళవారము ఐ డి ఓ సి సమావేశము హాలు నందు అందరు ఏం పి డి ఓ లు , ఏం పి ఓ లతో ఏర్పాటు చేసిన సమావేశములో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా మంజూరు చేయబడనున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి గజిటెడ్ అధికారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వెరిఫికేషన్ యూజర్ మాన్యువల్‌ను జిల్లా పరిపాలన విడుదల చేసిందన్నారు. ఈ మాన్యువల్ ద్వారా ఇళ్ల అర్హత పరిశీలన ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు మార్గదర్శకాలు అందించబడినట్లు అయన తెలిపారు. ఈ యూజర్ మాన్యువల్‌లో లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన ప్రమాణాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, అవసరమైన పత్రాల పరిశీలన, ఆన్లైన్ ఎంట్రీ ప్రక్రియలపై వివరమైన సూచనలు పొందుపరచబడ్డాయన్నారు. అందరు వీటిపై అవగాహనా కల్పించు కోవాలన్నారు. గజిటెడ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, నిజమైన అర్హులను గుర్తించేందుకు ఈ మార్గదర్శకాలు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయడం లక్ష్యంగా ఈ మాన్యువల్ రూపొందించబడిందని తెలిపారు. సంబంధిత అధికారులు విధిగా ఈ మార్గదర్శకాలను అనుసరించి, వెరిఫికేషన్ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేయాలని అధికారులు సూచించారు. ఈ సమావేశములోఅదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, పి డి హౌసింగ్ సయ్యద్ ముక్రం బాబా, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా కాంగ్రెస్ మొదటి పీఏసీ సమావేశం

**- పార్టీ బలోపేతం మరియు ప్రజా సంక్షేమమే లక్ష్యం**
**- అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి !**

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఈరోజు జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన మొదటి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం అత్యంత కీలకంగా సాగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, హుజూరాబాద్ ఇంచార్జీ వొడితెల ప్రణవ్, టీపీసీసీ జెనరల్ సెక్రెటరీ దుద్దిల్ల శ్రీను బాబు, కార్పొరేటర్, జి డబ్ల్యూ ఎం సి ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ మహిళా అధ్యక్షురాలు బంక సరళ, ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షులు శనిగరం సుధాకర్, సేవాదళ్ ఛైర్మన్ బొచ్చు చందర్, వోబీసీ సెల్ ఛైర్మన్ బొమ్మతి విక్రమ్ పాల్గొన్నారు. సమావేశంలోని ప్రధాన అంశాలు, నిర్ణయాలు: సంస్థాగత నిర్మాణం, విస్తరణ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా చర్చించారు. నిర్ణీత గడువులోగా జిల్లా, మండల కమిటీల నియామకాలను పూర్తి చేయాలని తీర్మానించారు. ప్రతి యూనిట్‌కు ఒక అధ్యక్షుడిని నియమించడం ద్వారా బాధ్యతలను వికేంద్రీకరించాలని నిర్ణయించారు. బీఎల్ఏ-2 సమగ్ర నిర్మాణం ఎన్నికల్లో విజయం బూత్ స్థాయిలోనే ఖరారవుతుంది. అందుకే ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బి ఎల్ ఎ -2 (బూత్ లెవెల్ ఏజెంట్స్ ) నియామకాలను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలి. ఓటర్ల జాబితా




పరిశీలన నుండి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వరకు వీరే మన సైన్యంగా ఉండాలని నిర్ణయించారు..పంచాయతీ, వార్డు కమిటీల వేగవంతం : గ్రామ పంచాయతీ మరియు మున్సిపల్ వార్డు కమిటీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయించారు..మండల అధ్యక్షుల ప్రమోషన్లు, మార్పులు పనితీరు ఆధారంగా మండల అధ్యక్షుల ప్రమోషన్లు మరియు అవసరమైన చోట మార్పుల గురించి చర్చించారు. డీసీసీ నామినేషన్ మార్గదర్శకాలపై స్పష్టతనిచ్చారు. డీసీసీ కార్యాలయ భూమి కేటాయింపులి : జిల్లా కాంగ్రెస్ పార్టీకి సొంత భవనం నిర్మించుకునేందుకు అవసరమైన భూమి కేటాయింపు ప్రక్రియపై ప్రత్యేకంగా చర్చించారు. రైతుల సంక్షేమం, యూఎస్‌డీఎల్ : యు ఎస్ డి ఎల్ అంశం మరియు దాని వల్ల రైతులపై పడే ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగకుండా పార్టీ అండగా ఉంటుందని, రైతులకు ఏ చిన్న కష్టం వచ్చినా కాంగ్రెస్ కార్యకర్తలు అండగా నిలబడాలని చర్చించారు. అనతరం ప్రభుత్వానికి ధన్యవాదాలు - కీలక తీర్మానాలు చేశారు పాఠశాలల్లో 'బ్రేక్‌ఫాస్ట్ & మిడ్-డే మీల్స్' పథకం (ముఖ్యమంత్రి అల్పాహార పథకం) గురించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యా సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ పథకం ఒక మైలురాయిగా నిలిచిందని, నిరుపేద విద్యార్థులు ఉదయం ఖాళీ కడుపుతో పాఠశాలకు రాకుండా చూడటం మరియు వారిలో పోషకాహార లోపాన్ని నివారించడం జరిగిందని, దీని వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు గణనీయంగా పెరిగిందని, పోషకవిలువలతో కూడిన అల్పాహారం అందడం వల్ల విద్యార్థుల్లో నేర్చుకునే సామర్థ్యం మరియు ఏకాగ్రత ఏర్పడిందని, మిడ్-డే మీల్స్ (మధ్యాహ్న భోజనం) నాణ్యతను పెంచుతూనే, ఉదయం పూట కూడా పౌష్టికాహారం అందించడంపై పీఏసీ సమావేశం హర్షం వ్యక్తం చేసింది. గిగ్ వర్కర్ల భద్రత - ప్రత్యేక చట్టం : నేటి ఆధునిక కాలంలో డెలివరీ ఏజెంట్లు (జొమాటో , స్విగ్గయ్ , దునజా ), క్యాబ్ డ్రైవర్లు (అలా , ఉబెర్ ) వంటి 'గిగ్ వర్కర్ల' పాత్ర పెరిగింది. వీరి కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడంపై పీఏసీ ముఖ్యమంత్రి ని అభినందిస్తూ.. వీరు ఏ సంస్థలోనూ శాశ్వత ఉద్యోగులు కాదు. పని ఆధారంగా సంపాదిస్తారు. వీరికి గతంలో ఎటువంటి సామాజిక భద్రత ఉండేది కాదు. ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించటం, పని గంటలకు తగిన ప్రతిఫలం అందేలా చట్టం రక్షణ కల్పిస్తుంది. వేతనాల నిలిపివేత లేదా వేధింపుల వంటి సమస్యలు ఎదురైనప్పుడు ఫిర్యాదు చేసేందుకు ఒక చట్టబద్ధమైన వేదిక దొరుకుతుంది. అసంఘటిత రంగ కార్మికుల కోసం ఇటువంటి చట్టం తీసుకురావడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తీర్మానించారు.

# ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ 15వ ఎడిషన్ కోసం చారిటీ బిబ్స్



హైదరాబాద్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ(హెచ్‌అర్ఎస్) ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ 15వ ఎడిషన్ కోసం చారిటీ బిబ్స్ అధికారికంగా ప్రారంభించినట్లు మంగళవారం ప్రకటించింది. క్రీడల ద్వారా సామాజిక మార్పును తీసుకురావాలనే తన నిబద్ధతను ఈ సందర్భంగా రన్నర్స్ సొసైటీ పునరుద్ఘాటించింది. కార్యక్రమ పోస్టర్ ను లక్డీకపూల్ లోని ఎఫ్ టీసీసీఐలో జరిగిన మీడియా సమావేశంలో ప్రముఖ మారథాన్ రన్నర్ సావన్ బార్వాల్ సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ చారిటీ బిబ్ చొరవ ద్వారా రన్నర్లు భారత్ లోని అగ్రశ్రేణి మారథాన్ ఈవెంట్లలో ఒకటైన ఈ పోటీలో పాల్గొంటూనే, తాము ఇష్టపడే సామాజిక ప్రయోజనాల కోసం నిధులను సేకరించవచ్చని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 35 స్వచ్ఛంద సంస్థలు ఈ మారథాన్ తో అనుసంధానం అయ్యాయని తెలిపారు.

# డీపీఆర్ఓకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ అభినందనలు




రాజన్న సిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ 28,(విజన్ ఆంధ్ర): జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఏడుకొండలు ఇటీవల బాధ్యతలు స్వీకరించగా.. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ ఏడుకొండలుకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర) : సింగరేణి ఆధ్వర్యంలో ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ మంగళవారం కొత్తగూడెం ఏరియాలో ఘనంగా ప్రారంభమైంది. రుద్రంపూర్‌లోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు, పిల్లలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఫుట్‌బాల్, వాలీబాల్, కిక్‌బాక్సింగ్, అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. 18 సంవత్సరాల లోపు బాలురు, బాలికలు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా పిల్లల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడం, శారీరక దృఢత్వం, క్రమశిక్షణను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత అవసరమని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన పెంపొందేందుకు ఇలాంటి సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏ అధ్యక్షులు నరసింహారావు, ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్‌రావు, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ రాములు, ఐఎన్‌టీయూసీ ట్రెజరర్ భీముడు, సీనియర్ పిఓ మురళి, కోఆర్డినేటర్ సాగర్, బి. వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలి..

**- రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి..**
**- తాగునీటి సమస్య రావద్దు..**
**- ముందస్తు చర్యలు తీసుకోవాలి..**
**- గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యం..**
**- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 28..గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలనీ, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి అధికారులు ఆదేశించారు. మంగళవారం వరిధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వివిధ అంశాలపై కరీంనగర్ జిల్లా సైదాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా, మండల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు జిల్లా మండల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కలెక్టర్ తో పాటు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఇందుకు అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించాలని ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే పేమెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలన్నారు. మొదటి విడత లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పూర్తయిన ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి మంజూరైన వివిధ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పైపులైన్ పనులు ట్యాంక్ మరమ్మత్తులు లీకేజీలు పనులు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఏమైనా మరమ్మత్తులు అవసరం ఉంటే నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ట భాగంగా చేపట్టాలని ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేలా చూడాలన్నారు. విద్య వైద్యము మహిళ సంక్షేమం విద్యుత్తు వ్యవసాయము తదితర అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుకున్నామని కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించేలా చూస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటికి సంబంధించిన పనులు పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతానికి అధికారులు అంతా ప్రత్యేకంగా కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులంతా సమన్వయంతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కరీంనగర్ జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, డీఆర్డీవో శ్రీధర్, డీఎస్ఓ నర్సింగరావు సివిల్ సప్లై డిఎం రజనీకాంత్ డిపిఓ జగదీశ్వర్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో యాదగిరి పలువురు జిల్లా అధికారులు మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.